www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525

Email : prajadarbar94@gmail.com

సంపుటి : 32 సంచిక : 37 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Thursday, May, 28, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

## ఈడీ అధికారులపై సీపీఎం కార్యకర్తల దాడి

**తిరువనంతపురం,మే,26:** కేరళలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. మాజీ ముఖ్యమంత్రి,సీపీఎం సీనియర్ నేత పినరయి విజయన్ అద్దెకు ఉంటున్న నివాసం వద్ద బుధవారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టోరేట్ (ఈడీ) అధికారులు సోదాలు ముగించుకుని వెళుతున్న సమయంలో వారి వాహనాలపై సీపీఎం కార్యకర్తలు, సానుభూతిపరులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో మూడు వాహనాలు ధ్వంసంకాగా, పలువురికి గాయాలయ్యాయి. సీఎంఆర్ఎల్-ఎక్సాలాజిక్ ఆర్థిక లావాదేవీల కేసుకు సంబంధించి ఈడీ అధికారులు విజయన్ నివాసంలో సోదాలు నిర్వహించారు. సోదాలు ముగిశాక అధికారులు తమ కాన్వాయ్‌లో బయలు దేరగా, అప్పటికే అక్కడ గుమిగూడిన సీపీఎం కార్యకర్తలు వారిని అడ్డగించారు. ఆగ్రహంతో కర్రలు, రాళ్లతో వాహనాలపై దాడి చేసి అద్దాలు పగలగొట్టారు.

ఈ దాడిలో ఒకడ్రైవర్ కంటికి గాజు పెంకులు తగలడంతో తీవ్ర గాయమైంది. మరో డ్రైవర్‌తో పాటు,కొందరు కేంద్ర భద్రతా సిబ్బంది,పోలీసులు కూడా స్వల్పంగా గాయపడ్డారు. సీపీఎం సీనియర్ నాయకులు అక్కడే ఉన్నప్పటికీ ఈ దాడి జరగడం గమనార్హం. ఘటన జరిగినప్పుడు పోలీసులు మొదట ప్రేక్షకపాత్ర వహించారనే విమర్శలు వస్తున్నాయి. ఈడీఅధికారులు ఎలాగోలా అక్కడి నుంచి తప్పించుకుని, సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఘటనపై ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీసులు రంగంలోకి దిగి దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయడం ప్రారంభించారు. అరెస్టు నుంచి తప్పించుకోవడానికి కొందరు కార్యకర్తలు సమీపంలోని పార్టీ కార్యాలయంలోకి పరుగులు తీయగా, పోలీసులు ఆ కార్యాలయాన్ని చుట్టుముట్టారు. ఈ ఘటనతో రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.

### కేరళ మాజీ సీఎం పినరయి విజయన్ ఇంటి వద్ద హై టెన్షన్..

- ఈడీ సోదాలు ముగిశాక అధికారుల వాహనాలపై సీపీఎం కార్యకర్తల దాడి
- దాడిలో మూడు వాహనాలు ధ్వంసం, పలువురికి గాయాలు
- పోలీసుల తీరుపై విమర్శలు, పలువురు నిరసనకారుల అరెస్ట్...




### గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేతల బాహాబాహీ...

### కిందపడిన ఫిరోజ్‌ఖాన్..!


- ప్రోటోకాల్ విషయంలో ఫిరోజ్ ఖాన్, ఉస్మాన్ అల్ హజ్రీ మధ్య ఘర్షణ
- అజారుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో వివాదం
- అడ్డుకునేందుకు ప్రయత్నించిన వీహెచ్‌ను నెట్టివేసే యత్నం
- ఇది తమ ఫ్యామిలీ విషయమన్న ఫిరోజ్ ఖాన్



**హైదరాబాద్,మే,26:** కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం రసాభాసగా మారింది. మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ ముందే నేతలు ఫిరోజ్ ఖాన్, ఉస్మాన్ అల్ హజ్రీ ఘర్షణపడ్డారు. ఉస్మాన్ నెట్టివేయడంతో ఫిరోజ్ ఖాన్ కిందపడ్డారు. ప్రోటోకాల్ విషయంలో వీరి మధ్య గొడవ జరిగింది. అజారుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో వివాదం చెల రేగింది. ఈ క్రమంలో ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. ఇద్దరి మధ్య ఘర్షణను అడ్డుకునేందుకు సీనియర్ నేత వి. హనుమంతరావు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఆయనను కూడా నెట్టివేసే లా వారి తీరు ఉండటంతో మిగిలిన వారు అడ్డుకున్నారు.


### అరణ్య ఫామ్‌హౌస్‌కు బండి భగీరథ్

### సీన్ రీకన్‌స్ట్రక్షన్



**హైదరాబాద్,మే,26:** పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్‌ను పేట్‌బషీ రాబాద్ పోలీసులు కస్టడీకి తీసుకుని మొయినాబాద్ మండలంలోని అరణ్య ఫామ్‌హౌస్‌కు తీసుకువెళ్లి సీన్ రీకన్‌స్ట్ర క్షన్ చేశారు. ఇప్పటికే పోలీసులు బండి భగీరథ్ నలుగురు స్నేహితులను ప్రశ్నించారు. బాధితురాలు, ఆమె తల్లి స్టేట్‌మెంట్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. అరణ్య ఫామ్‌హౌస్‌లో తన కుమార్తెపై అఘాయిత్యం జరిగిందని బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కుమార్తెను ఒత్తిడి చేసి మద్యం తాగించి, అనంతరం అనుచితంగా ప్రవర్తించినట్లు ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు బండి భగీరథ్‌ను కస్టడీకి తీసుకువెళ్లి, సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. ఈ నెల 16వ తేదీన అరెస్టైన బండి భగీరథ్ ప్రస్తుతం చర్లపల్లి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు.

## మమతా బెనర్జీకి షాక్...



### పార్టీకి రాజీనామా చేసిన మహిళా ఎంపీ

- ప్రాథమిక సభ్యత్వం సహా అన్ని పదవులకు రాజీనామా చేసిన బరాసత్ ఎంపీ
- బరాసత్ నుంచి నాలుగుసార్లు ఎంపీగా గెలిచిన కకోలి ఘోష్ దస్తికార్
- సీఎం అధ్యక్షతన జరిగిన పరిపాలనా సమావేశం అనంతరం ఈ నిర్ణయం

**బరాసత్,మే,26:** పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బరాసత్ ఎంపీ కకోలి ఘోష్ దస్తికార్ టీఎంసీలోని అన్ని పదవులకు రాజీనామా చేశారు. ఇటీవల ఆమె టీఎంసీ బరాసత్ పార్లమెంటరీ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత కొద్దిరోజులకే పార్టీలోని అన్ని పదవుల నుంచి వైదొలగడం గమనార్హం. బరాసత్ లోక్ సభ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు ఆమె ఎంపీగా గెలుపొందారు. ఇటీవల ముఖ్యమంత్రి సువేందు అధికారి అధ్యక్షతన జరిగిన కీలక పరిపాలన సమావేశానికి హాజరయ్యారు. ఆ తర్వాత కొన్ని గంటలకే ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం. పార్టీని వీడటం ఎంతో బాధాకరమని కకోలి ఘోష్ దస్తికార్ పేర్కొన్నారు. తాను అఖిల భారత తృణమూల్ మహిళా కాంగ్రెస్ ఛైర్‌పర్సన్ పదవితో పాటు, పార్టీలోని ఇతర సంస్థాగత పదవులు, కమిటీలు, బాధ్యతల నుంచి తప్పుకున్నానని ఆమె పేర్కొన్నారు. ప్రాథమిక సభ్యత్వం సహా పార్టీలోని అన్ని పదవులకు రాజీనామా చేసినట్లు చెప్పారు. పార్టీకి చెందిన ఎంపీ...ఒక ఎంపీ మహిళా ఎంపీ పట్ల అనుచితంగా ప్రవర్తించడంపై స్పందించనప్పుడు పార్టీలో ఎందుకు కొనసాగాలని అన్నారు.

### ఓటరు జాబితాలో పేరు లేకపోతే పౌరసత్వం పోయినట్లు కాదు

**- సుప్రీంకోర్టు**



ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక ము మ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను సమర్థించినసుప్రీంకోర్టు పౌరసత్వంపై కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ప్రక్రియపై దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిపిన న్యాయస్థానం ఓటరు జాబితా నుంచి వ్యక్తి పేరు తొలగించినంత మాత్రాన పౌరసత్వం రద్దయినట్లు కాదని స్పష్టం చేసింది.

చీఫ్ జస్టిస్ సూర్యకాంత్,జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మా సనం ఈకీలక ఆదేశాలు జారీ చేసింది. ఓటరు జాబితా సవరణ కేవలం ఎన్నికల్లో పాల్గొనేందుకు మాత్రమే పరిమి తమని పేర్కొంది. ఓటరు జాబితాలో పేరు చేర్చాలా? వద్దా?అని నిర్ణయించే అధికారం మాత్రమే ఎన్నికల సంఘా నికి ఉందని స్పష్టం చేసింది.

**అనుమానిత పేర్లు కేంద్రానికి...**

పౌరసత్వంపై అనుమానంతో ఓటరు జాబితా నుంచి తొలగించిన వారి పేర్లను మాత్రం కేంద్ర హోం శాఖకు పంపాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

### భారత్ లో అత్యంత సుదీర్ఘ రైలు ప్రయాణం

### 12 రాష్ట్రాల మీదుగా 3 మూడ్రోజుల జర్నీ..!



**హైదరాబాద్,మే,26:** భారత రైల్వే నెట్‌వర్క్‌లో వివేక్ ఎక్స్‌ప్రెస్‌కు ఒకప్రత్యేక స్థానంఉంది. దేశంలోనే అత్యంతసుదీర్ఘమైన రైలు మార్గంలో ప్రయాణించే ఘనత ఈరైలు సొంతం. అసోంలోని దిబ్రూగఢ్‌లోప్రారంభమై దేశపు దక్షిణ అంచున ఉన్న కన్యా కుమారి వరకు ఈరైలు ప్రయాణిస్తుంది. ఈ ప్రయాణంలో రైలు సుమారు 4,155 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. ఈ సుదీర్ఘ ప్రయాణానికి దాదాపు 74 నుంచి 75గంటల సమయం పడుతుంది. అంటే, దాదాపు 3 పగళ్లు, 3 రాత్రులు ప్రయాణంలోనే గడపాల్సి ఉంటుంది. తన ప్రయాణ మార్గంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు సహా దాదాపు 12 రాష్ట్రాల గుండా ఇది వెళుతుంది.




### మాపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం..

### ఐరాసలో పాక్‌పై భారత్ ఫైర్...

**న్యూఢిల్లీ,మే,26:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ) వేదికగా పాకిస్థాన్‌పై భారత్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ, సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత వంటి సూత్రాలను పాకిస్థాన్‌యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందని ఆరోపించింది. తమపై జరిగే ఉగ్రదాడుల నుంచి తమను తాము రక్షించుకునే పూర్తి హక్కు తమకుందని, పాకిస్థాన్ చర్యలకు తగిన పర్యవసానాలు ఉంటాయని గట్టిగా హెచ్చరించింది. చైనా అధ్యక్షతన జరిగిన యూఎన్ఎస్సీ బహిరంగ చర్చలో భారత శాశ్వత ప్రతినిధి, రాయబారి హరీశ్ పర్వతనేని మాట్లాడుతూ.. పాకిస్థాన్ చేసిన ఆధారరహిత ఆరోపణలను తిప్పికొట్టారు. "స్వతంత్ర భారతదేశం ఏర్పడిన నాటి నుంచే, సరిహద్దు ఆక్రమణలతో పోరాడుతోంది. చట్టబద్ధంగా, తిరిగి మార్చలేని విధంగా భారత్‌లో విలీనమైన భూభాగాలను ఆక్రమించుకోవడానికి పాకిస్థాన్ ప్రయత్నిస్తూనే ఉంది" అని ఆయన చారిత్రక వాస్తవాలను గుర్తు చేశారు.



### మార్కెట్ రేసులో దూసుకుపోతున్న అదానీ పవర్..!

**న్యూఢిల్లీ,మే,26:** భారత స్టాక్ మార్కెట్లో అదానీ గ్రూప్‌నకు చెందిన 'అదానీ పవర్' సరికొత్త మైలురాయిని అందుకుంది. దేశీయ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌ను వెనక్కి నెట్టి అత్యంత విలువైన కంపెనీల జాబితాలో ముందుకు దూసుకెళ్లింది. ఈ ఏడాది ఇప్పటివరకు షేర్ల ధర ఏకంగా 68 శాతం మేర పెరగడంతో మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా అదానీ పవర్ ఈ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది.

**దేశంలో 11వ స్థానానికి**

నేటి ట్రేడింగ్‌లో అదానీ పవర్ షేరు దాదాపు 3 శాతం లాభపడి రూ. 252 వద్ద సరికొత్త 52 వారాల గరిష్ఠాన్ని తాకింది. ఈ భారీ పెరుగుదలతో కంపెనీ మొత్తం మార్కెట్ విలువ సుమారు రూ. 4.85 లక్షల కోట్లకు చేరింది.

### ఆఫ్రికాలో ఎబోలా కలకలం..!

### ఎబోలా కొత్త వేరియంట్‌కు రష్యా వ్యాక్సిన్..!



**ఆఫ్రికాలో బుండిబుగ్యో రకం వైరస్ వ్యాప్తి**

**న్యూఢిల్లీ,మే,26:** ఆఫ్రికా దేశాలను వణికిస్తున్న ఎబోలా కొత్త వేరియంట్‌కు తమ శాస్త్రవేత్తలు సరికొత్త వ్యాక్సిన్ కనుగొన్నట్లు రష్యా ప్రకటిం చింది. కాంగో,ఉగాండా దేశాల్లో బుండిబుగ్యో అనే కొత్త రకం ఎబోలా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతుండటంతో 'ప్రపంచ ఆరోగ్య సంస్థ' (డబ్ల్యూహెచ్ఓ) ఇప్పటికే అంతర్జాతీయ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించింది. ఈ ప్రాణాంతక వేరియంట్‌కు ఇప్పటివరకు ఎలాంటి గుర్తింపు పొందిన టీకా లేకపోవడంతో రష్యా తెచ్చిన కొత్త ఆవిష్కరణకు అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం సెంట్రల్ ఆఫ్రికా దేశాల్లో బుండిబుగ్యో ఎబోలా రకం తీవ్ర కల కలం రేపుతోంది. కాంగోలో దీని తీవ్రత అత్యంత ప్రమాదకర స్థాయికి చేరినట్లు డబ్ల్యూహెచ్ఓ వెల్లడించింది. ఇప్పటికే అక్కడ వందలాది మంది ఈ వైరస్ బారిన పడ్డారు. ఇప్పటివరకు అందుబాటులో ఉన్న ఎబోలా వ్యాక్సిన్లు కేవలం 'జైర్' అనే పాత వేరియంట్‌పై మాత్రమే పని చేస్తుండటంతో ఈ కొత్త ముప్పును అడ్డుకోవడం వైద్య నిపుణులకు సవాలుగా మారింది.

**రష్యా శాస్త్రవేత్తల ముందడుగు:** ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో రష్యా ఆరోగ్య శాఖమంత్రి మిఖాయిల్ మురాష్కో ఈ కీలక ప్రకటన చేశారు. తమ దేశ పరిశోధకులు తయారు చేసిన కొత్త టీకా ఈ అరుదైన బుండిబుగ్యో వేరియంట్ నుంచి పూర్తి రక్షణ కల్పిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఆశారాంకు జీవిత ఖైదు..

### వెంటనే లొంగిపోవాలని ఆదేశం..



**జైపూర్,మే,26:** స్వయం ప్రకటిత ఆధ్యాత్మిక గురువు ఆశారాం బాపూకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. మైనర్ విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో కింది కోర్టు విధించిన జీవిత ఖైదును రాజస్థాన్ హైకోర్టు సమర్థించింది. ఆయన దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ బుధవారం సంచలన తీర్పు వెలువరించింది. ప్రస్తుతం మధ్యంతర వైద్య బెయిల్ పై బయట ఉన్న 86 ఏళ్ల ఆశారాం వెంటనే అధికారుల ఎదుట లొంగిపోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే,ఇదే కేసులో సహ నిందితులుగా ఉన్న శిల్పి, శరత్‌చంద్‌లను నిర్దోషులుగా ప్రకటిస్తూ కోర్టు విముక్తి కల్పించింది. జస్టిస్ అరుణ్ మోంగా, జస్టిస్ యోగేంద్ర కుమార్ పురోహిత్‌లతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. 2013ఆగస్టులో జోధ్‌పూర్‌లోని తన ఆశ్రమంలో మైనర్ బాలికపై ఆశారాం లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈతీర్పును సవాల్ చేస్తూ ఆశారాం హైకోర్టును ఆశ్రయించారు. ఈ అప్పీల్‌పై 2026 ఫిబ్రవరి 16 నుంచి ఏప్రిల్ 20 వరకు హైకోర్టు రోజువారీ విచారణ జరిపి,తీర్పును రిజర్వ్ చేసింది. నేడు తుది తీర్పును వెల్లడించింది.విచారణ సమయంలోఆశారాం తరఫు న్యాయవాదులు ఇది కట్టుకథ అని వాదించారు. బాధితురాలి తల్లిదండ్రుల వాంగ్మూలాల్లో వైరుధ్యాలు ఉన్నాయని, ఘటన జరిగిన రోజు రాత్రి ఆశారాంకు, బాధితురాలికి మధ్య ఎలాంటి ఫోన్ కాల్స్ జరగలేదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఇవే సాక్ష్యాధారాలతో కొందరు సహ నిందితులు నిర్దోషులుగా విడుదలైనందున, ఆశారాంను కూడా దోషిగా పరిగణించలేరని వాదనలు వినిపించారు.అయితే, ప్రాసిక్యూషన్, బాధితురాలి తరఫు న్యాయవాది పి.సి. సోలంకి ఈ వాదనలను తీవ్రంగా వ్యతిరేకించారు.

## కొండగట్టు అంజన్నకు రూ.50 వేల విరాళం అందజేసిన కోరుట్ల భక్తుడు



మల్యాల/మే,27 (ప్రజా దర్బార్ )జగిత్యాల జిల్లా మల్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని బుధవారం కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ భక్తుడు వి. శ్రీరాములు తన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు, అధికారులు ఘనస్వాగతం పలికారు.స్వామివారి దర్శనానంతరం ఆలయ ముఖ్య అర్చకులు పవన్.. శ్రీరాములు కుటుంబ సభ్యులకు స్వామివారి శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలు అందించారు.?ఆలయంలో ప్రతిరోజూ భక్తులకు ఉచితంగా వడ్డించే నిత్యాన్నదాన కార్యక్రమానికి శ్రీరాములు కుటుంబం తమ వంతు సహాయంగా రూ. 50,000 (యాభై వేల రూపాయల) నగదును విరాళంగా ప్రకటించింది. ఈ మేరకు విరాళం సొమ్మును ఆలయ అధికారులకు అందజేసి, రశీదును తీసుకున్నారు. స్వామివారి సేవలో భాగస్వాములు కావడం తమ పూర్వజన్మ సుకృతమని ఈ సందర్భంగా వి. శ్రీరాములు పేర్కొన్నారు.ఈ విరాళం అందజేత కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి హరిహర్‌నాథ్, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఉప ప్రధాన అర్చకులు చిన్న రాము, టెంపుల్ ఇన్స్పెక్టర్ తూము శ్రీనివాస్ తదితర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా మంచిరేవుల అశోక్ ఏకగ్రీవ ఎన్నిక



రంగారెడ్డి బ్యూరో చీఫ్ 27 మే (ప్రజాదర్బార్):- లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్ నగర్ స్టార్స్ అధ్యక్షులు రామచందర్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ సమావేశం షాద్ నగర్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సభ్యులందరూ సమావేశానికి హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం 2026 -2027 సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ ఆఫ్ స్టార్స్ నూతన అధ్యక్షుడిగా మంచిరేవుల అశోక్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా జనరల్ సెక్రెటరీగా ఎం.రామచంద్రయ్య,ట్రెజరర్ గా రోమియో రమేష్,ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా ఎస్.నరసింహారావు,డాక్టర్ నాగవర్ధన్ రెడ్డి ఎనుకున్నారు.ఈ కార్యక్రమానికి సీనియర్ లయన్స్ మంచిరేవుల సాయి కృష్ణ, గందు నారాయణ,గాదం రమేష్, మల్చలం మురళి,గిరి బాబు ఆంజనేయులు తదితరులు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన కార్యవర్గానికి అభినందించారు.

## సిరిసిల్ల 17వ వార్డులో నూతన రైతు చికెన్ మార్కెట్ షాప్ ప్రారంభం



సిరిసిల్ల టౌన్, మే 27, ప్రజాదర్బార్: బుధవారం రోజు స్థానిక 17వ వార్డు కూరగాయల మార్కెట్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు చికెన్ మార్కెట్ షాప్‌ను బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి , స్వయం ఉపాధి లో భాగంగా రైతు చికెన్ మార్కెట్ షాప్‌ను ఏర్పాటు చేసిన షేక్ బాబా (చోటు), జీవన్ అభినందించారు. వినియోగదారులకు నాణ్యమైన చికెన్ అందిస్తూ వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో మరిన్ని శాఖలుగా విస్తరించాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ వర్ధంతికి ఘన నివాళులు

ములుగు, మే 27(ప్రజాదర్బార్): ములుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా ఆధ్వర్యంలో భారత మొదటి ప్రధాని స్వర్గీయ పండిత్ జవహర్ లాఈల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, కిషాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పల్లె జైపాల్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి చింతనిప్పుల బిక్షపతి,సీనియర్ నాయకులు, మున్సిపాలిటీ కౌసిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,ప్రజా ప్రతినిధులు,యూత్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా రవాణాకు కృషి

## షాద్ నగర్ డిపో కు నూతనంగా 8 సిటీ బస్సులు మంజూరు



బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రంగారెడ్డి బ్యూరో చీఫ్ 27 మే (ప్రజాదర్బార్):- రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బస్టాండ్ ఆవరణ లో నూతనంగా షాద్ నగర్ డిపోకు మంజూరైన 8 సిటీ బస్సులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి షాద్ నగర్ నియోజకవర్గంలో ప్రతి పల్లెకు మార్గానికి ఆర్టీసీ సర్వీసులు సేవలు అందేలా చేయడమే లక్ష్యంగా ఉన్నామని ప్రతి గ్రామానికి ఆర్టిసి బస్సు వెళ్లి వచ్చేలా చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, ఆర్టీసీ డీఎం ఉష ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, కౌన్సిలర్ రాజు నాయక్, దిలీప్, కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్, మురళీమోహన్ (అప్పి), కో ఆప్షన్ సభ్యురాలు ఉషారాణి, ముబారక్ అలీ ఖాన్, కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి అంబటి ప్రభాకర్, శ్రీశైలం గౌడ్, చందు నాయక్, మహమ్మద్ ఇబ్రహీం, కరుణాకర్, నాగమణి, మంజుల, మంగ అశోక్, రవితేజ, నీ రటి వాసు, షఫీద్దీన్, జాంగరీ రవి, జగదీష్ మహమూద్ , శంకర్, తుపాకుల శేఖర్, బాబు నాయక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు పారదర్శకంగా నాణ్యతగా చేపట్టాలి జిల్లా కలెక్టర్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మే 27 (ప్రజా దర్బార్) నాగర్కర్నూల్ జిల్లాబుధవారం ఉదయం అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని బల్మూర్ మండలం లోని కొండనాగుల గ్రామం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న రోడ్డు చదును పనులను హేమంత్ కేశవ్ పాటీల్ ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి పనుల పురోగతిని ఆయన నేరుగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.కొండనాగుల గ్రామం లో పనులు జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్న కలెక్టర్ అక్కడ పనిచేస్తున్న కూలీలతో ఆప్యాయంగా మాట్లాడారు. రోజువారీ హాజరు నమోదు, కూలి చెల్లింపులు సమయానికి అందుతున్నాయా లేదా అనే అంశాలపై ఆరా తీశారు. కూలీలకు తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళా కూలీలతో ప్రత్యేకంగా మాట్లాడి పనిస్థలాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుత ఉపాధి హామీ పథకం గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ముఖ్యమైన పథకమని తెలిపారు. గ్రామాల్లో చేపడుతున్న రోడ్డు చదును, చెరువుల అభివృద్ధి, వాననీటి సంరక్షణ వంటి పనులు గ్రామీణాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతి పనిని పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను సూచించారు.రోడ్డు పనుల నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. గ్రామస్తులు కూడా పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, గ్రామ రహదారుల అభివృద్ధితో రాకపోకలకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని తెలిపారు.

# శ్రీ కట్ట మైసమ్మ తల్లి అభివృద్ధికి దాతల ఔదార్యం

## నల్లమోని బిక్షపతి రూ.1,00,000, లక్ష,రూపాయలు అల్వాల దర్శన్ గౌడ్ రూ.1,10,000 లక్ష పది వేల రూపాయలు - రోమియో రమేష్ రూ.100.000 లక్ష రూపాయలు విరాళం అందజేత



రంగారెడ్డి బ్యూరో చీఫ్ 27 మే (ప్రజాదర్బార్):- షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 21, 22 వార్డు భగత్ సింగ్ కాలనీలో లోని శ్రీ కట్ట మైసమ్మ పోచమ్మ తల్లి గుడి ఎదురుగా ఉన్న ప్లాటు కొనుగోలు కోసం భక్తులు,దాతలు విశేషంగా ముందుకొచ్చారు.గుడి అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న విరాళాల సేకరణ కార్యక్రమంలో దాతలు ఉదారంగా విరాళాలు అందజేశారు.దాతలుగా నల్లమోని బిక్షపతి రూ. 1 లక్ష,రూపాయలు, అల్వాల దర్శన్ గౌడ్ రూ. 1 లక్ష 10 వేల రూపాయలు రోమియో రమేష్ రూ. 1 లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఈ విరాళాలను కట్ట మైసమ్మ గుడి కమిటీ అధ్యక్షులు నల్లమోని శ్రీధర్ ఆధ్వర్యంలో సోమవారం సేకరించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ గుడి అభివృద్ధి కోసం భక్తులు స్వచ్ఛందంగా ముందుకు రావడం ఆనందదాయకమన్నారు. దాతల సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిరాల సురేష్, శ్రీకాంత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.దాతలకు కమిటీ ఆశీర్వచనం "అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం అందించిన ప్రతి రూపాయి పవిత్ర సేవ దాతలు చేసిన ఈ ధర్మకార్యానికి కట్ట మైసమ్మ తల్లి కరుణాకటాక్షాలు ఎల్లవేళలా వారి కుటుంబాలపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని గుడి కమిటీ అధ్యక్షులు నల్లమోని శ్రీధర్ తెలిపారు.

# పేదల ఇళ్లపై రాజకీయాలు చేయడం సిగ్గుచేటు

## - ఇందిరమ్మ ఇండ్లపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న కేటీఆర్- మండిపడ్డ బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్





మేడిపల్లి,మే27(ప్రజాదర్బార్) : కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుంటే వాటిపై రాజకీయాలు చేయడం సిగ్గుచేటని బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ విమర్శించారు. మంగళవారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మేడ్చల్ జిల్లా బీబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ బోమ్మక్ కళ్యాణ్ కుమార్,ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరుతో వేలాది మంది పేదలను మోసం చేశారని ఆరోపించారు.ఇళ్ల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు .కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తోందని తెలిపారు.పేదలకు ఇళ్లు అందిస్తుంటే కేటీఆర్ ఓర్వలేక నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా రాజకీయ విమర్శలతో కాలక్షేపం చేయడం బీఆర్ఎస్ నాయకులకు అలవాటైందన్నారు. పేదల ఆనందాన్ని కూడా జీర్ణించుకోలేక ప్రభుత్వం పై విమర్శలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరాటి మల్లేష్,దయ్యాల అలివేలు,రాహుల్,యువజన నాయకులు అసర్ల బీరప్ప,జన్నె రాజు,అంబాల అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో అవధూత గిరి మహారాజ్ పుణ్యస్నానం, ప్రత్యేక పూజలు



కాళేశ్వరం,మే27,ప్రజాదర్బార్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో నిర్వహిస్తున్న సరస్వతి అంత్య పుష్కరాలలో బుధవారం రోజున శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, పీఠాధిపతి, శ్రీ దత్త గిరి మహారాజ్ ఆశ్రమం బర్డీ వారు సరస్వతి నదిలో పుణ్యస్నానం ఆచరించారు. త్రివేణి సంగమం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయానికి చేరుకుని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆశీర్వచన మండపంలో అర్చకులకు, భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఆలయం తరపున స్వామివారి శేష వస్త్రాలను మహారాజ్ స్వామీజీకి అందించారు . ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సలహాదారు గోవింద హరి, ఆలయ ఈవో ఎస్.మహేష్, చైర్మన్ మోహన్ శర్మ, ధర్మకర్తలు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల ద్వారా మహిళలు రాణించాలి




నందిగామ మే 27 (ప్రజాదర్బార్):-రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా వారోత్సవాలు ప్రారంభం కాగా బుధవారం మహిళా శిశు సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు సంబంధిత అధికారులు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ కొమ్ము కృష్ణ హాజరయ్యారు. సమావేశంలో సర్పంచ్ తెలుపుతూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు సమృద్ధిగా ఉంటాయని తద్వారా బంగారు తెలంగాణ సాధన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మండలంలోని మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. కోటి మంది మహిళలని కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఏపిఎం భగవత్, డిపిఎం నరసింహ, ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డ్ మెంబర్స్ అగ్గిప్రసాద్,శివగళ్ల సురేష్, సిసి అమృతమ్మ, గ్రామా మహిళా సంఘాల సభ్యులు,పాల్గొన్నారు.

## కీసరలో రైతులకు జిలుగు, జనుము సబ్సిడీ పంపిణీ

కీసర, మే 27, ప్రజా దర్బార్:కీసర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం రైతులకు జిలుగు, జనుము సబ్సిడీ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ ప్రయోజనాలను వివరించి, అవసరమైన సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వ్యవసాయ రంగానికి మరిన్ని ప్రోత్సాహకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు.అనంతరం ఏఓ మాధవీలత,ఏఈవో మనోజ్ రెడ్డి హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ పన్నాల బుచ్చిరెడ్డి, డైరెక్టర్లు కె.అంజిరెడ్డి,మల్లేశ్, ధర్మనాయక్ పలువురు రైతులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మల్యాల/మే,27 (ప్రజా దర్బార్ )జగిత్యాల జిల్లా మల్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వస్తి వేదమంత్రాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత అర్చకులు శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్. అంజనా రెడ్డి, ఏఈఓ గుండి హరిహరనాథ్, టెంపుల్ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్ తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం వడ్లను మొక్కజొన్నను వెంటనే కొనుగోలు చేయాలి

## బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు దారమోని గణేష్



కల్వకుర్తి (ప్రజాదర్బార్) మే 27 రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తడిసిన వరి ధాన్యాన్ని మొక్కజొన్నను కొనుగోలు చేయాలని,అకాల వర్షం కారణంగా నష్టపోయిన అన్నదాతను ఆదుకోవాలని టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు దారంని గణేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్వకుర్తి మండలం ఎలికట్ట గ్రామంలో నిన్న రాత్రి కురిసిన వర్షం కారణంగా గ్రామంలో నష్టపోయిన రైతుల కుటుంబాలను బుధవారం నాడు ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు దారమోని గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు పండించిన వరి ధాన్యాన్ని సమయానికి కొనకపోవడం, వడ్లను నింపుకోవడానికి కనీసం గన్ని బ్యాగులను కూడా సమయానికి సరఫరా చేయకపోవడం చేత కల్లాలలో ఎండిన వడ్లు వర్షానికి తడిసిపోవటం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలికట్ట ఒక్క గ్రామంలోనే సుమారు నాలుగు నుండి ఐదు టన్నుల ధాన్యం వర్షం దాటికి తడిసి కాలువల వెంట కొట్టుకుపోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ హయాంలో రైతుల వద్దకే వచ్చి ఎప్పటికప్పుడు వడ్లను కొనుగోలు చేసి అదే రోజు రైతుల అకౌంట్లో వరి ధాన్యం డబ్బులు వేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి దక్కిందని గణేష్ తెలిపారు ప్రతి సంవత్సరం పంటలు వేసుకునే ముందు రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో వేసి రైతు పెట్టుబడికి సహాయం అందించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి దక్కిందని గణేష్ రైతులకు గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భీమయ్య, కేశవులు,కంఠం రవి, యాకూబ్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు, తరలింపులో వేగం పెంచాలి -వాహనాలు, హమాలీల సంఖ్యను పెంచాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, మే-27, ప్రజాదర్బార్ ప్రతినిధి : జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు, తరలింపులో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, మిల్లులు, గోదాంలలో అన్ లోడింగ్ వేగవంతం చేసి నిల్వ చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పురోగతి, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ బుధవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం కొనుగోళ్లు, మిల్లుల్లో అన్ లోడింగ్ పై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. మిల్లుల వారీగా లక్ష్యం మేరకు ధాన్యం అన్ లోడింగ్ చేయాలని స్పష్టం చేశారు. కొనుగోళ్ల శాతం పెరిగేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న బస్తాలను వెంటనే మిల్లులు, గోదాములకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గన్నీ బ్యాగులు, కొనుగోలు కేంద్రాల్లో చేస్తున్న ట్యాబ్ ఎంట్రీ, తదితర వివరాలు ఆరా తీశారు. కొనుగోళ్ళు పూర్తయిన కేంద్రాల నుంచి వాహనాలు, హమాలీలను అపరెల్ పార్క్ కు పంపించి, అన్ లోడింగ్ వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని, వాహనాలను ఇతర కేంద్రాలను తరలించాలని సూచించారు. సాధ్యమైనంత త్వరగా కొనుగోళ్ళు సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# మౌలిక వసతుల కల్పనే ప్రధాన లక్ష్యం

## - గడ్డపోతారం మున్సిపాలిటీలో రూ.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జిన్నారం, మే 27 (ప్రజాదర్బార్): పటాన్ చెరు నియోజకవర్గంలోని నూతన మున్సిపాలిటీలను అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని, ప్రతి గ్రామానికి మౌలిక వసతుల కల్పన ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం, లక్ష్మీపతిగూడెం, వావిలాల, గడ్డపోతారం, అల్లీనగర్, కిస్టాయపల్లి, ఖాజీపల్లి, జీఎంఆర్ కాలనీలలో రూ.15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ పాలకవర్గ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రహదారులు, డ్రైనేజీలు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# దేవదాయ శాఖ అధికారుల రెండు నాలుకల ధోరణి..?







కాళేశ్వరం,మే27,ప్రజాదర్బార్: కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా దేవదాయ శాఖ అధికారుల వ్యవహార తీరు భక్తుల్లో అయోమయానికి దారితీస్తోంది. త్రివేణి సంగమంలో పితృదేవతలకు పిండ ప్రదానాలు చేస్తే పుణ్యఫలం సిద్ధిస్తుందని ప్రచారం చేస్తూ ఆలయ ఆవరణలో ప్రత్యేక ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన అధికారులు, మరోవైపు జ్ఞాన సరస్వతి ఘాట్ వద్ద మాత్రం "భక్తులు కేవలం పుష్కర స్నానాలు మాత్రమే ఆచరించాలి. ఎలాంటి పూజలు, పిండ ప్రదానాలు చేయరాదు" అంటూ బోర్డులు ఏర్పాటు చేయడం వివాదాస్పదంగా మారింది. ఒకే పుష్కర ప్రాంతంలో పరస్పర విరుద్ధ సూచనలు కనిపించడంతో భక్తులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఎక్కడ పిండ ప్రదానాలు చేయాలి..? ఎక్కడ చేయకూడదు..? అనే విషయంపై స్పష్టత లేక భక్తులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. కొందరు భక్తులు దీనిని అధికారుల నిర్లక్ష్యంగా అభివర్ణిస్తుండగా, మరికొందరు "దేవదాయ శాఖ రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తోంది" అంటూ మండిపడుతున్నారు. సరస్వతి పుష్కరాలకు రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో ఇలాంటి విభిన్న ప్రకటనలు మరింత అయోమయానికి దారితీస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. వెంటనే దేవదాయ శాఖ అధికారులు స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసి భక్తుల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని కోరుతున్నారు. అలాగే పిండ ప్రదానాలు సాధారణ ఘాట్ వద్దే జరిగేలా చర్యలు చేపట్టి, సరస్వతి ఘాట్ ను సురక్షితంగా ఉండేలా కేవలం భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేలా తగు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతుల కోసం మోడీని కలవండి.. బీజేపీ ఎంపీలకు కేకే సవాల్



తంగళ్ళపల్లి, మే 27(ప్రజా దర్బార్): రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ ఆధ్వర్యంలో నాయకులు ట్రాక్టర్‌ను తాళ్లతో లాగుతూ వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మాట్లాడుతూ రైతుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతుల బాగు కోరితే రాష్ట్రంలోని 8 మంది బీజేపీ ఎంపీలు ప్రధాని మోడీని కలిసి ధాన్యం కొనుగోలు, రైతు సమస్యల పరిష్కారంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో రైతులు పండిస్తున్న వరి ధాన్యంలో కేంద్రం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడం లేదని, ఉత్తర భారతదేశంలో గోధుమలు కొనుగోలు చేస్తూ ఇక్కడి రైతుల పట్ల వివక్ష చూపుతోందని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ వంటి కీలక నిర్ణయాలు కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందని గుర్తు చేశారు. రైతులు అధైర్యపడవద్దని, ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రైతుల విషయంలో రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించిన కేకే.. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ రైతుల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే పనులతో మానేరు పైప్‌లైన్ ధ్వంసం

## - ఓడేడు గ్రామంలో తాగునీటి తో ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు- వెంటనే మరమ్మతులు చేపట్టాలని సర్పంచ్ కవిత-కిషన్ రెడ్డి డిమాండ్



ముత్తారం,మే 27(ప్రజాదర్బార్): ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చిందని గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత-కిషన్ రెడ్డి తెలిపారు. గ్రామానికి మానేరు నుంచి సరఫరా అయ్యే తాగునీటి పైప్‌లైన్‌ను గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనుల సందర్భంగా ధ్వంసం చేయడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామానికి మానేరు నీటిని సరఫరా చేసే పైప్‌లైన్ ప్రాంతంలో మంగళవారం గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనులకు సంబంధించిన సిబ్బంది గుంత తవ్వడంతో పైప్‌లైన్ దెబ్బతిన్నదన్నారు. దీంతో గ్రామంలో తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందని తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులతో మాట్లాడి సాయంత్రం నాలుగు గంటల వరకు సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరినప్పటికీ,తమ సిబ్బంది ఎవరూ అందుబాటులో లేరని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని ఆమె విమర్శించారు. "మా సిబ్బంది అందుబాటులోకి వచ్చిన తర్వాతే పనులు చేస్తాం"అంటూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే వేసవి తీవ్రత ఎక్కువగా ఉండటంతో తాగునీరు లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టి గ్రామానికి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని సర్పంచ్ పోతుపెద్ది కవిత-కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# డీలర్లు చట్టాలకు లోబడి వ్యాపారం చేయాలి

## మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర,చింతకాని వీరేందర్.



డీలర్లు అందరూ విత్తన చట్టం పురుగుమందుల చట్టం ఎరువుల చట్టం లకు లోబడి వ్యాపారం చేయాలని డీలర్లకు సూచించారు. నాగులవంచ రైతు వేదికలో చింతకాని మరియు బోనకల్ మండలాల ఇన్పుట్ డీలర్లకు సమావేశం నిర్వహించారు. వానాకాలం సమీపిస్తున్న సందర్భంగా డీలర్లు అందరూ విత్తనాలను మంచి కంపెనీల నుంచి తెప్పించి రైతులకు అమ్మాలని దానికి సంబంధించిన ఇన్వాయిసులు ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు మరియు గ్రో అవుట్ రిజల్ట్స్ దగ్గర పెట్టుకోవాలని స్టాక్ రిజిస్టర్ లను ప్రతిరోజు అప్డేట్ చేయాలని డీలర్లకు సూచించారు. రైతుల ప్రయోజనార్థం రైతులకు అమ్మేటువంటి విత్తనాల గుణగణాలను రైతులకు వివరించాలని మరియు రైతులకు సరియైన రీతిలో గైడెన్స్ ఇవ్వాలని కోరారు. ప్రతి నెల 5వ తారీఖున ఫ్యామిలీలో విత్తన స్టాక్ రిపోర్టును అప్డేట్ చేయాలని ఏ డి ఏ డీలర్లకు ఆదేశించారు. ఎరువులకు సంబంధించిన ఓ ఫార్మ్‌లను లైసెన్స్ లో పొందుపరచుకోవాలని మరియు పురుగుమందులకు సంబంధించిన ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు లైసెన్స్ లో పొందుపరచుకోవాలని డీలర్లను ఆదేశించారు. ఎక్స్పైర్ స్టాక్ ఉన్నట్లయితే సపరేట్గా ఉంచి ఎక్స్పైర్ స్టాక్ నాట్ ఫర్ సేల్ అని బోర్డు పెట్టాలని డీలర్లకు సూచించారు. లైసెన్సులను కనిపించే విధంగా డిస్ప్లే చేయాలని మరియు స్టాక్ బోర్డులను ప్రతిరోజు అప్డేట్ చేయాలని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను పురుగుమందులను మాత్రమే సరఫరా చేయాలని ఎవరైనా నిబంధనలను అతిక్రమించినట్లయితే వారి మీద చర్యలు తీసుకోబడుదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చింతకాని ఏవో సోములపల్లి మానస, బోనకల్ ఏవో పసునూరి వినయ్ కుమార్, ~ాజూా కళ్యాణి మరియు తేజ పాల్గొన్నారు

# నిరుద్యోగ యువత ఉద్యోగ సాధనకు ఎస్సీ స్టడీ సర్కిల్ బలమైన వేదిక కావాలి

## - ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలి- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి-వడ్డేపల్లి లోని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ ప్రజాదర్బార్ మే 27: నిరుద్యోగ యువత ఉద్యోగ సాధనలో ఎస్సీ స్టడీ సర్కిల్ ఒక బలమైన వేదికగా నిలవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం వడ్డేపల్లి సమీపంలోని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ పొందుతున్న విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. స్టడీ సర్కిల్‌లో అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, గతంలో వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల వివరాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఇక్కడ చేరిన ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యంతో కృషి చేస్తూ విజయాన్ని సాధించాలని సూచించారు. పేద నిరుద్యోగ యువతకు నాణ్యమైన, ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత శిక్షణ అందించి పోటీ పరీక్షల్లో విజేతలుగా తీర్చిదిద్దడమే ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ సర్కిళ్లు అన్ని విధాలుగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాల సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తులో ఉన్నత అధికారులుగా ఎదిగే అవకాశాన్ని వదులుకోకుండా క్రమశిక్షణతో చదువుతూ లక్ష్య సాధనకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత శిక్షణా అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని తమ లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ హనుమకొండ జిల్లా అధికారి బి. నిర్మల, స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కె. జగన్మోహన్, వార్డెన్ కృష్ణ, కనకరాజు, బి. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రూ.10 లక్షల హామీ



మల్కాజిగిరి, మే 27,(ప్రజాదర్బార్) : మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి తన వంతుగా రూ.10 లక్షలు ఇస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హామీనిచ్చారు. వాయుపురిలో నిర్మాణం మధ్యలో నిలిచి పోయిన జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ స్థలాన్ని బుధవారం ఆయన సందర్శిం చారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా సహకరించాలని జర్నలిస్టులు కోరగా,దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. తన వంతుగా రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తానని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో రెండు ప్రెస్ క్లబ్‌ల ప్రతినిధులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అదే విధంగా, ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం ఇప్పటికే ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు, అలాగే ప్రస్తుత ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి రెండు ప్రెస్ క్లబ్‌ల ప్రతినిధులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపా రు. జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీకగా నిలిచే ప్రెస్ క్లబ్ భవనం త్వరలో పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# అధికారుల 'మామూలు' నిద్ర..

# అక్రమ వెంచర్‌లో జోరుగా ప్లాట్ల విక్రయాలు!

## - సర్వే నెంబర్ 527లో 90% పైగా ప్లాట్లు స్వాహా..-

## 'ప్రజాదర్బార్' కథనానికి ఉలుకూ లేదు.. పలుకూ లేదు!


హెచ్ఎండిఏ పరిధిలో 'త్రిపుల్ ఆర్'
రియల్ దందా.. పర్మిషన్లు లేవు..








చింతపల్లి, మే 28 (ప్రజాదర్బార్ ప్రతినిధి): చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలోని సర్వే నెంబర్ 527 లో సాగుతున్న 'త్రిపుల్ ఆర్' (ఆర్ ఆర్ ఆర్ ) అక్రమ ఫామ్ ల్యాండ్ దందాపై నిన్న 'ప్రజాదర్బార్' పత్రిక ఆధారాలతో సహా సంచలన కథనాన్ని ప్రచురించినప్పటికీ, స్థానిక అధికారులలో ఎలాంటి చలనం లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో, అక్రమార్కులు ఏకంగా 90 శాతానికి పైగా ప్లాట్లను అమ్ముకొని సొమ్ము చేసుకున్నట్లు నమ్మదగిన సమాచారం అందుతోంది. కళ్లున్నా చూడని అధికారులు.. చేతులు కాలిన తర్వాతేనా చర్యలు? ?ఎలాంటి హెచ్ఎండిఏ అనుమతులు లేకుండా, కనీసం గ్రామ పంచాయతీ అనుమతి కూడా తీసుకోకుండా యథేచ్ఛగా రోడ్లు వేసి, పర్యావరణ చట్టాలకు విరుద్ధంగా వందలాది తాడి చెట్లను నరికేసి, తగులబెట్టిన ఘోరం కళ్లముందే కనిపిస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు కూర్చోవడం వెనుక అసలు రహస్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ?ప్రజల అమాయకత్వమే పెట్టుబడిగా.. ఎక్సైజ్ శాఖ ఎస్సై బృందం క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, నిబంధనల ఉల్లంఘనను గుర్తించినప్పటికీ.. రియల్ ఎస్టేట్ కేటుగాళ్లు మాత్రం రంగురంగుల బ్రోచర్లు చూపిస్తూ అమాయక ప్రజలకు ప్లాట్లను అంటగట్టే పనిని నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికే మెజారిటీ ప్లాట్లు అమ్ముడు పోవడం వెనుక అధికారుల 'అండదండలు' పుష్కలంగా ఉన్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రశ్నార్థకంగా బాధితుల భవిష్యత్తు? ?అనుమతులు లేవు.. భవిష్యత్తు శూన్యం: హెచ్ ఎం డి ఏ లేదా ఎల్‌పీ ( ఎల్ పి ( నెంబర్ లేని ఈ లేఅవుట్‌లో ప్లాట్లు కొన్న వారి పరిస్థితి ఏమిటనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. ?కఠిన ఎప్పుడు?: ఆర్టీఐ ( ఆర్ టి ఐ ) దరఖాస్తుదారుడు ఆలేకంటి మురళి పోరాటంతో ఈ దందా వెలుగులోకి వచ్చినప్పటికీ, బాధ్యులైన వెంచర్ యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంలో ఎందుకు జాప్యం జరుగుతోంది ప్రజలను మోసం చేస్తూ, ప్రకృతిని ధ్వంసం చేసిన ఈ 'త్రిపుల్ ఆర్' వెంచర్ యజమానులపై వారికి పరోక్షంగా సహకరిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు తక్షణమే సమగ్ర విచారణ జరిపి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధ్యులను జైలుకు పంపాలని స్థానిక ప్రజలు తీవ్రస్థాయిలో డిమాండ్ చేస్తున్నారు.

# గీతంలో నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీ.ఎడ్.

## - 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఆరంభం -

## ఎన్.సి.ఇ.టి.లో అర్హత సాధించడం తప్పనిసరి



పటాన్ చెరు, మే 27, (ప్రజాదర్బార్): హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరం నుంచి నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (సమగ్ర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని)ను ప్రవేశపెట్టనుంది. ఈ ప్రోగ్రామ్ ద్వారా బి.ఏ. బి.ఎడ్., బి.ఎస్సీ. బి.ఎడ్. అనే నాలుగేళ్ల డ్యూయల్-మేజర్ అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీలను అందిస్తుందని స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రిచా శర్మ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. భారతదేశ జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020 చట్రంలో ఇది భాగమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ శర్మ వివరిస్తూ, భవిష్యత్తు కోసం అత్యంత అర్హత కలిగిన, బహుళ-విషయ పరిజ్ఞానం గల విద్యావేత్తలను తయారు చేసే లక్ష్యంతో, 12 తరగతి లేదా ఇంటర్మీడియెట్ తరువాత వెంటనే విషయ పరిజ్ఞానాన్ని వృత్తిపరమైన బోధనా శిక్షణతో అనుసంధానించడానికి సమగ్ర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. పాఠశాల విద్యలోని వివిధ దశలలో ఉన్న విద్యార్థుల కోసం వారి వయస్సుకు తగిన అభ్యాస అనుభవాలను సృష్టించగల ఉత్సాహవంతులైన, వృత్తిపరంగా శిక్షణ పొందిన, సామాజిక బాధ్యత గల ఉపాధ్యాయులను తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలియజేశారు. నాలుగేళ్ల సమగ్ర కార్యక్రమం, కాబోయే ఉపాధ్యాయులకు విషయం, బోధనా పద్ధతులు, విలువలు, తరగతి గది ఆచరణలో సమగ్ర శిక్షణను అందించడమే ప్రధాన లక్షాలుగా డాక్టర్ రిచా పేర్కొన్నారు. ఈ పాఠ్యప్రణాళిక 21వ శతాబ్దపు ప్రపంచ విద్యా ప్రమాణాలకు అనుగుణంగా ఉంటూనే, బాల్య దశ సంరక్షణ, విద్య (ఈసీసీఈ), ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం (ఎఫ్ఎల్ఎన్), సమ్మిళిత విద్య, భారతీయ విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలకు కూడా ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సమగ్ర అండర్ గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయ విద్యా కార్యక్రమం, కొత్త పాఠశాల నిర్మాణంలోని నాలుగు దశలైన- ఫౌండేషనల్, ప్రిపరేటరీ, మిడిల్, సెకండరీ (5ం3ం3ం4) కోసం ఉపాధ్యాయులను సిద్ధం చేస్తుందని డాక్టర్ రిచా వివరించారు. విద్యార్థులు సాంప్రదాయ ఐదేళ్ల మార్గానికి బదులుగా తమ ఉపాధ్యాయ విద్యను నాలుగేళ్లలో పూర్తి చేయవచ్చని, తద్వారా ఒక విద్యా సంవత్సరాన్ని ఆదా చేసుకోవచ్చని ఆమె తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను, ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 223 భాగస్వామ్య సంస్థలలో (ఐఐటీలు, ఎన్ఐటీలు, ప్రాంతీయ విద్యా సంస్థ (ఆర్ఐఈ)లు, కేంద్ర, రాష్ట్ర విశ్వవిద్యాలయాలతో పాటు గీతంలో కూడా) ఈ కోర్సును అందిస్తున్నారని, దాదాపు 16,950 సీట్లు దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయని డాక్టర్ రిచా శర్మ పేర్కొన్నారు. జాతీయ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఎన్.సి.ఇ.టి.) 2026 ద్వారా ఈ కోర్సులో ప్రవేశాలను నిర్వహిస్తారని, ఈ పరీక్షలో సాధించిన అర్హతను బట్టే ఆయా సంస్థలు ప్రవేశాలు కల్పిస్తాయని తెలిపారు. మరిన్ని వివరాల కోసం, ఆసక్తి గల విద్యార్థులు లేదా వారి తల్లిదండ్రులు 95 42 42 42 59 / 66 లను సంప్రదించాలని, లేదా గీతం అధికారిక వెబ్ సైట్ షషష.స్త్రఱ్ణుఎ.వంబ ను సందర్శించాలని డాక్టర్ రిచా సూచించారు.

# అకాల వర్షానికి రైతన్న విలవిల

## - కొనుగోలు కేంద్రాల్లో తడిచిన ధాన్యం, రైతన్నల ఆగ్రహం



జిన్నారం, మే 27 (ప్రజాదర్బార్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షం రైతులను తీవ్రంగా నష్టపరిచింది. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసి ముద్దయింది. మున్సిపల్ పరిధిలోని పలు కొన ుగోలు కేంద్రాల్లో రైతులు రోజుల తరబడి ధాన్యాన్ని నిల్వ ఉంచి కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారు. అయితే రాత్రి సమయంలో ఒక్కసారిగా కురిసిన భారీ వర్షంతో ధాన్యపు కుప్పలపై కప్పిన టార్పాలిన్లు ఈదురు గాలులకు ఎగిరిపోవడంతో పెద్ద ఎత్తున ధాన్యం తడిసిపోయింది. రాత్రి వేళ కావడంతో చాలా మంది రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద లేకపోవడం వల్ల నష్టం మరింత పెరిగింది. "సరైన సమయంలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెట్టుబడుల భారం, వాతావరణ మార్పులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు ఈ వర్షం మరింత దెబ్బతీసిందని వాపోతున్నారు.తడిసిన ధాన్యాన్ని మళ్లీ ఆరబెట్టేందుకు రైతులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఎప్పుడు వర్షం పడుతుందో తెలియని పరిస్థితుల్లో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కొనుగోలు ప్రక్రియ ఆలస్యం కావడం వల్లే ఈ నష్టం జరిగిందని ఆరోపిస్తున్న రైతులు, అధికారులు వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఆందోళన, నిరాశ స్పష్టంగా కనిపిస్తోంది.

## కొనుగోళ్ళు సాధ్యమైనంత

# త్వరగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్



గంభీరావుపేట, మే -27, ప్రజాదర్బార్ : తుది దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బుధవారం గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఈ కేంద్రంలో ఎంత ధాన్యం సేకరించారు? ఎంత వరకు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశారు అనే వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను కలెక్టర్ ఆరా తీయగా, ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరుకుందని, తూకం వేసిన బస్తాలను మిల్లుకు వాహనాల ద్వారా తరలిస్తున్నామని కలెక్టర్ కు వివరించారు. తూకం వేసిన బస్తాలను జాప్యం చేయకుండా కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని కలెక్టర్ సూచించారు. ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియపై ఆరా తీశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముందుగానే టార్పాలిన్లు సరిపడా అందుబాటులో పెట్టుకోవడం ద్వారా వర్షాలకు ధాన్యం తడవకుండా ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లుకు తరలించిన అనంతరం మిల్లులో అన్ లోడింగ్ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. సన్న రకాల సాగుపై దృష్టి సారించాలని రైతులను కోరారు. తనిఖీలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, వ్యవసాయ అధికారిణి అఫ్జల్ బేగం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, తదితరులు ఉన్నారు.

# మహిళ వార్షికోత్సవాల్లో ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మే 27 ( ప్రజా దర్బార్)నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి, సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అలాగే మహిళా శక్తి భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జూన్ 3న నాగర్‌కర్నూల్‌లో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వారి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.పార్టీలకు అతీతంగా ప్రజా సేవ చేయడమే తమ లక్ష్యమని, ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర,వైస్ చైర్మన్ బాదం రమేష్,టౌన్ ప్రెసిడెంట్ జక్కా రాజు , స్థానిక కౌన్సిలర్స్ ,మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు దూరంగా ఉందాం. సర్పంచ్ దేవేందర్ నాయక్




ప్రజాదర్బార్. మహేశ్వరం.మే. 27 రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని గంగారం గ్రామం తండా బాల్య వివాహల గూర్చి అవగాహన సదస్సు గ్రామసభ నిర్వహించిన సర్పంచ్ దేవేందర్ నాయక్ బాల్య వివాహం చేయటం చట్టరీత్యా నేరమని గ్రామ సభలో సర్పంచ్ దేవేందర్ నాయ క్ గ్రామ ప్రజలకు పెద్దలకు వివరించారు బాల్య వివాహం 18 సంవత్సరాల లోపల బాలికలకు 21 సంవత్సరం లోపల బాలునికి వివాహం చేయటం చట్టరీత్యా నేరం అని బాల్య వివాహం జరిపించిన లేదా ఆ కార్యక్రమంలో పాల్గొన్న ఏ వ్యక్తినైనా రెండు సంవత్సరాలు కాలాగార శిక్ష. మరియు లక్ష రూపాయల జరినామా ఉంటుందని గ్రామంలోని తల్లిదండ్రులకు మరియు బంధుమిత్రుల కు గ్రామ ప్రజలకు గ్రామ పెద్దలకు తెలియపరిచారు.వివాహం జరిపించి న. పూజారులకు బాల్య వివాహానికి హాజరైన వారికి పెళ్లికి సహకరించిన వారు ఎవరైనా కారాగాల శిక్ష అనుభవించక తప్పదని గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ వివరించారు అందుకని బాల్య వివాహాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవేందర్ నాయక్ ఉపసర్పంచ్ మహేందర్ ఎం రవి ఎం మోహన్ ఎం.ధర్మ అంగన్వాడీ టీచర్ రూప గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## పలువురిని పరామర్శించిన ప్రశాంత్ కుమార్ రెడ్డి

ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మే27: బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) మంచాల మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బస్సు పుల్లారెడ్డి గుండె సంబంధిత సమస్యతో కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసి, ఆయనను పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆగపల్లి గ్రామ శాఖ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రఘునందన్ కుమారుడు అనిరుధ్ ని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. అనంతరం యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన భూపతి సువర్ణ స్వర్గస్తులైన విషయం తెలియగా ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మలితరం ఇవిటోల్ విమానం జెన్-2 ఆవిష్కరణ

హైదరాబాద్, మే 27 (ప్రజా దర్బార్):బ్లజ్ ఏరోస్పేస్ నాలుగేళ్ల రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ తర్వాత తన మలితరం ఇవిటోల్ విమానం జెన్-2ను ఆవిష్కరించినట్లు బ్లజ్ ఏరోస్పేస్ కంపెనీ ఫౌండర్, సీఈఓ అమర్ శ్రీ వత్సవాయ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎండియా పార్ట్నర్స్ మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ ఆంధ్ర, ఐడియాస్ప్రింగ్ క్యాపిటల్ మేనేజింగ్ పార్ట్నర్ నాగనంద్ దొరస్వామి లతోకలసి ఆయన మాట్లాడుతూ ఇది కంపెనీ రూపొందించిన ప్లాట్ఫారమ్ ఆర్కిటెక్చర్ వంటిస్ ఆధారంగా వచ్చిన తొలి కమర్షియల్ గ్రేడ్ విమానం అన్నారు. జెన్-2 విమానం 200 కిలోలకుపైగా పేలోడ్ మోసే సామర్థ్యంతో, 500 కిలోలలోపు టేకాఫ్ వెయిట్ కలిగి ఉందని తెలిపారు. పూర్తిగా ఎలక్ట్రిక్ శక్తితో పనిచేసే ఈ విమానం ప్రస్తుతం ఫ్లైట్ టెస్టింగ్ దశలో ఉందని, దీన్ని హెవీ పేలోడ్ లాజిస్టిక్స్ కోసం రూపొందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో హైడ్రోజన్-ఎలక్ట్రిక్ టెక్నాలజీతో దీర్ఘదూర ప్రయాణికుల విమానాలను 2027-28 నాటికి తీసుకురావాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.



# పేద విద్యార్థులకు సేవ చేసే అదృష్టం కల్పించిన భగవంతుడికి రుణపడి ఉంటా

### : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి







మునుగోడు మే 27 (ప్రజా దర్బార్) మంగళవారం రాత్రి మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు బహుమతి పురస్కారం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి -లక్ష్మి దంపతులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తి జీవితంలో అన్నిటికంటే పెద్ద ఆస్తి విద్య, చదువుతోపాటు సంస్కారం ముఖ్యం మేము చేసే ఈ సహాయంతో మీరు వృద్ధి చెంది ఎంతో మందికి సహాయపడాలి. ఎవరికి ఎటువంటి సహాయం కావాలన్నా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ మీతో ఉంటుంది. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులని బాగా చూసుకోవాలి. మీడియాలో కార్పొరేట్ కళాశాల ర్యాంకులు కాదు మునుగోడు ప్రభుత్వ పాఠశాలల ర్యాంకులు చూడాలి అని ఆమె అ న్నారు. అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు సేవే చేసే అదృష్టం కల్గించిన భగవం తుడికి రుణపడి ఉంటా. గ్రామాలలో తిరిగి ప్రభుత్వ బడుల పరిస్థితులను చూస్తే దారుణంగా ఉంది. కనీస వసతులు లేక విద్యార్థుల అవస్థలు అంతఇంత కాదు. వసతులను చూసి పేద విద్యారుల కోసం నియోజకవర్గాలలో ప్రోత్సాహ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకున్న. రానున్న రోజుల్లో విద్యకి వైద్యానికి ఎక్కువ బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేస్తున్న. విద్య వైద్యం కోసం ప్రభుత్వం తో పోరాటం చేస్తా. కమిషన్ల పేరుతో కాంట్రాక్టులను పెంచడం కాదు. పేద విద్యార్థులకు కోసం బడ్జెట్లు పెంచాలి. పోషకాలతో కూడిన ఆహారం లేక పిల్లలలో ఎదుగుదల లేదు. హాస్టల్స్ లో తిరుగుతుంటే నీళ్ళ చారు, నీళ్ళ పప్పు పెడుతున్నారు. మునుగోడు నియోజకవర్గంలో 18 హాస్టల్స్ ఉన్నవి ఎక్కడ కూడా మెరుగైన వసతులు లేవు. సొంత నిధులతో మర్రిగూడ లో కోట్ల రూపాయలు పెట్టి వసతులు ఏర్పాటు చేశాం. ప్రభుత్వం అన్ని వసతులు కల్పించాలాంటే ప్రభుత్వం దగ్గర నిధులు ఉండవు,మన శక్తి తో ఎంతో కొంత పేదవారికి సహాయం చేయాలి.ఇప్పటి వరకు 77 లక్షల 77 రూపాయలు ప్రోత్సాహకాలు అందించాం. ఫౌండేషన్ తో రెండు వేయిల మందికి కంటి ఆపరేషన్స్ చేయించాం, కోట్లు ఖర్చు పెట్టి ఓల్డ్ ఏజ్ హోం కట్టించాం. కష్టపడే విద్యార్థులకు ఫౌండేషన్ అండగా ఉ ంటుంది.నిరుపేద కుటుంబాలలో చదువుకునే స్తోమత లేని విద్యార్థులకు ఫౌండేషన్ అండగా ఉంటుంది. రాష్ట్రం లో విద్యలో మునుగోడు నియోజకవర్గంల ముందుండేల కష్టపడాలి. సోషల్ మీడియాకు ఆకర్షితులై పిల్లలజీవితాలు చిత్తైపోతున్నాయి. తల్లిదండ్రులు పిల్లలని ఎప్పటికప్పుడు గమనిస్తూ కంటికిరెప్పలాగా చూసుకోవాలి అని ఆయన తల్లిదండ్రులకు సూచించారు.గత ఏడాది(2024-2025 విద్యా సంవత్సరం) 63 ప్రభుత్వ పాఠశాలలు, 189 మంది విద్యార్థిని విద్యార్థులు, 21,00000/- పారితోషికం అందజేశారు. మొన్నటికి మొన్న(2025-2026 విద్యా సంవత్సరం) 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 151 మంది విద్యార్థులు, 24,50,000/- పారితోషకం అందించారు. ఇప్పుడు 63 ప్రభుత్వ పాఠశాలలు, 192 మంది విద్యార్థిని విద్యార్థులు, 32,20,000/- పారితోషికం అందిస్తున్నారు. పేద విద్యార్థుల చదువుకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తూ రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు కృషి చేస్తున్నారు. ప్రతిభకు పట్టం కడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాదిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద అక్షరాల 77,70,000 రూపాయల నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. మనిషి ప్రవర్తనలో మార్పు రావాలంటే చదువు ఎంతో ముఖ్యం, పేదవాన్ని ధనికున్ని చేసేది చదువే, ఒక గుమస్తా కొడుకును కలెక్టర్ ని చేసేది చదువే...చదువు ప్రాముఖ్యతకు ప్రాదాన్యమిస్తూ మునుగోడు నియోజకవర్గంలో ప్రబుత్వవిద్యకు పెద్దపీఠ వేస్తూ పేద విద్యార్థుల చదువుకు చేయూతనిస్తూ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు చేస్తున్నక్రుషి అందరిని ఆలోచింపచేస్తుంది...పేదల విద్య విషయంలో వారు తీసుకుంటున్న నిర్ణయాలు, చేస్తున్న కార్యక్ర మాలు ప్రతి ఒక్కరిని ప్రభావితం చేస్తున్నాయి... తన మాత్రుమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరుమీద ఒక వైపు ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ మరో వైపు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్ లో పదవతరగతిలో ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం, త్రుతీయ స్థానం సాదించిన విద్యార్థిని విద్యార్థులకు 25000 రూపాయలు, 15000 రూపాయలు,10000 రూపాయల నగదు పారితోషికం తో పాటు ప్రతిభా పురస్కారాలు, జ్ఞాపికలను అందిస్తున్నారు. గత (2024-2025) విద్యా సం వత్సరం లో 63 ప్రభుత్వ పాఠశాలలు, 189 మంది విద్యార్థిని విద్యార్థులు, 21,00000/- పారితోషికం అందించారు..ఈ (2025-2026) విద్యా సంవత్సరంలో 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి ప్రథమ , ద్వితీయ, త్రుతీయ పారితోషకం అందించారు.. ఈరోజు 63 ప్రభుత్వ పాఠశాలల్లో పదవతరగతిలో ప్రథమ, ద్వితీయ, త్రుతీయ స్థానాలు సాదించిన 192 మంది విద్యార్థిని విద్యార్థులకు 32,20,000/- పారితోషికం అందిచారు.. మునుగోడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ నగదు పురస్కారాల బహుమతి కార్యక్రమం జరిగింది..కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి కోమటిరెడ్డి లక్ష్మీరాజ్ గోపాల్ రెడ్డి జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంబించారు...అనంతరం కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులు అందించి అబినందనలు తెలియచేశారు...

## కొండగట్టు అంజన్న ఆలయంలో బాంబ్, డాగ్ స్క్వాడ్ విస్తృత తనిఖీలు





మల్యాల/మే,27 (ప్రజా దర్బార్ ) జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ అంజనేయ స్వామి ఆలయ పరిసరాల్లో బుధవారం భద్రతా తనిఖీలు కలకలం రేపాయి. జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాంబ్ డిటెక్షన్, డాగ్ స్క్వాడ్ బృందాలు ఆలయ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించాయి. సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ తనిఖీల్లో భాగంగా పోలీసులు ఆలయ ప్రాంగణం, భక్తులు వేచి ఉండే క్యూలైన్లు, స్వామివారి దర్శన ప్రాంతాలు, మరియు భక్తుల విశ్రాంతి గదులను (సత్రాలను) అణువణువూ క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానాస్పద వస్తువులు ఏవీ లేవని నిర్ధారించుకున్నారు.?రాష్ట్రం నలుమూలల నుండి కొండగట్టుకు వచ్చే భక్తుల రక్షణ మరియు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగానే ఈ తనిఖీలు చేపట్టినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. భక్తుల భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఆలయ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. భక్తులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఏబీవీపీ విద్యార్థి నాయకులు డిమాండ్

అయిజ, మే 27 ( ప్రజా దర్బార్): ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న మౌలిక వసతుల కొరతను వెంటనే పరిష్కరించాలని ఏబీవీపీ అయిజ శాఖ డిమాండ్ చేసింది. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో నగర సంయుక్త కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ, పాఠశాలల్లో ఉ పాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు అందించాలని కోరారు.ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లను కచ్చితంగా కేటాయించాలి. అనుమతులు లేకుండా నడుస్తున్న విద్యా సంస్థలపై తనిఖీలు చేపట్టాలి. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించి,



పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలని ఏబీవీపీ నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, శ్రీహరి, విష్ణు, నందకిషోర్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి దాతల అండ బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ

శాయంపేట ప్రజాదర్బార్ మే 27 :ఆర్థిక ఇబ్బందులతో జీవిస్తున్న ఓ నిరుపేద కుటుంబానికి సామాజిక సేవకులు, దాతలు అండగా నిలిచారు. పక్షవాతం కారణంగా రెండేళ్లుగా మంచానికే పరిమితమైన అలవాల రాజు ఇటీవల కోమాలోకి వెళ్లి మృతి చెందడంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. భార్య స్వప్న రోజువారీ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా, కుమారుడు రిత్విక్ ఆరో తరగతి చదువుతున్నాడు. కుటుంబ పరిస్థితిని గమనించిన సామాజిక సేవకుడు అమ్మ అశోక్ ఈ విషయాన్ని పరకాల 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారికి తెలియజేశారు. స్పందించిన కౌన్సిలర్ కుటుంబానికి 50 కిలోల సన్న బియ్యం తో పాటు 14 రకాల నిత్యావసర వంట



సామాగ్రిని అందజేశారు. సామాజిక సేవకుడు అమ్మ అశోక్ స్వయంగా ఆ సరుకులను కుటుంబానికి చేరవేశారు.

## పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం సహించం - తడి--పొడి చెత్త వేర్వేరుగా సేకరణ తప్పనిసరి

### - ఊర చెరువు రిటైనింగ్ వాల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి- హనుమకొండ జిల్లా కలెక్టర్, బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ ఆదేశం



హనుమకొండ ప్రజాదర్బార్ మే 27: హనుమకొండ జిల్లా కలెక్టర్, బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా సందర్శించి అభివృద్ధి పనుల పురోగతి, పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ముందుగా గోపాలపూర్ ఊర చెరువు వద్ద ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఊర చెరువు డీసిల్టేషన్ టెండర్లు పూర్తయిన నేపథ్యంలో వెంటనే పనులు ప్రారంభించి, వర్షాకాలం ప్రారంభానికి ముందే చెరువును పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని సూచించారు. అదేవిధంగా 56వ డివిజన్‌లోని గోపాలపూర్ ఊర చెరువు సమీపంలో "వేస్ట్ టు ఆర్ట్" కార్యక్రమంలో భాగంగా చెత్త వేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. చెత్త లేకుండా పరిశుభ్రంగా, సుందరీకరణతో తీర్చిదిద్దిన ప్రాంతాలను పరిశీలించి నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. అనంతరం 53వ డివిజన్ ఆదర్శ్ నగర్‌లో విండో కంపోస్టింగ్ ప్రక్రియను పరిశీలించారు. బాలసముద్రంలో ఉన్న వెహికిల్ షెడ్, సెకండరీ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లను తనిఖీ చేశారు. డోర్ టు డోర్ చెత్త సేకరణలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం తగిన స్థాయిలో జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఇంటి వద్ద తప్పనిసరిగా తడి--పొడి చెత్త వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత జవాన్లు, ఇన్‌స్పెక్టర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాలసముద్రంలోని వర్మీ కంపోస్టింగ్ యూనిట్, విండో కంపోస్ట్, బయో కంపోస్ట్ యూనిట్లను పరిశీలించిన కలెక్టర్, బయో కంపోస్ట్ యూనిట్లు 100 శాతం సామర్థ్యంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బయో మీథనైజేషన్ ప్లాంట్‌ను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో సీఎంహెచ్ డాక్టర్ రాజారెడ్డి,జిల్లా ఇరిగేషన్ అధికారి కిరణ్ కుమార్, డీఈ హర్ష వర్ధన్, సూపర్వైజర్ నరేందర్, ఎస్సై భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మరకత శ్రీలక్ష్మీగణపతి స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు





అల్వాల్, మే 27 (ప్రజాదర్బార్): అల్వాల్ పట్టణ పరిధి కానాజీగూడాలోని మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం లో బుధవారం వేకువజామున సుప్రభాత సేవ, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. దేవస్థాన వ్యవస్థాపకుడు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి మాట్లాడుతూ మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారి దర్శనం సకల పాప వినాశనం, మహా మంగళప్రదమని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం సుమారు రూ.200 కోట్ల అంచనాతో దేవాలయ విస్తరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఇందులో అన్నప్రసాద భవనం, నిత్య కళ్యాణ మండపం, కోనేరు, వసతి గృహాలు, గోశాల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాకట్టు ఒకరికి వరం.... మరొకరికి శాపం..

**- అవసరాన్ని ఆసరాగా తీసుకొని అధిక వడ్డీ వసూళ్లు - కాళీ ప్రాంసరీ కాగితాలపై సంతకం పెట్టి ఇస్తున్న దళారులు**

**- వడ్డీలు కట్టలేక వాహనాలను కోల్పోతున్న వాహనదారులు**



**మిర్యాలగూడ/వేములపల్లి మే 27 (ప్రజాదర్బార్):-** అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై చర్యలేవి.వాహన తాకట్టు దందా మిర్యాలగూడ పరిధిలో జోరుగా కొనసాగుతుంది. వాహనం తాకట్టు పెట్టుకునే వారికి మూడు పూలు ఆరు కాయల అన్న చందనంగా వ్యాపారం కొనసాగుతుంది. ఈ వ్యాపారం అధిక వడ్డీ వసూలు దందాగా మారుతున్నప్పటికీ పట్టించుకోని నాధుడే కరువయ్యాడు. దీంతో అధిక వడ్డీ వసూలు చేసే వారి చేతిలో వాహనాల యజమానులు ఆర్థికంగా కూదెలు అయి జీవితాలను కోల్పోతున్నారు. బైక్ , కారు కుదవ పెట్టుకునే ముందు ఎలాంటి ప్రామిసరి వ్రాయకుండా బాండ్ పేపర్ , కాళీ కాగితాలపై సంతకాలు పెట్టి దందా కొనసాగిస్తున్నారు. బైక్ లు కుదా పెట్టుకునేవారు ఒక ముఠాగా ఏర్పడి ఈ దందా కొనసాగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల అమాయకత్వం ,ఆపదను ఆసరాగా చేసుకొని ఈ దళారులు దందాను కొనసాగిస్తున్నారు. బైకు యజమానుల నుంచి తక్కువ ధరకు అధిక వడ్డీకి కుద పెట్టుకుంటారు. అనంతరం ఈ బైకును వేరే వ్యక్తులకు ఎక్కువ ధరకు కుదర పెడతారు. ఈ సమయంలో బైకు యజమాని బైకు తీసుకోకపోతే ఇది మీకే సొంతం అవుతుంది అని చెప్పి మరి దంద యదేచ్ఛగా సాగిస్తున్నారు. అసలేం జరుగుతుంది అంటేఅత్యవసరం ఉన్న ప్రజలు వారి దగ్గర ఉన్న బైక్ , కారు లు గాని కుదబట్టి అధిక వడ్డీకి డబ్బులు తీసుకుంటారు. ప్రజల అవసరంని బట్టి ఈ దళారులు రేటు ఫిక్స్ చేస్తుంటారు. అత్యవసరం కావడంతో ప్రజలు దళారులు చెప్పే రేటుకే వారి వద్ద బండి పెట్టి డబ్బులు తీసుకుంటారు. ఈ తరుణంలో దళారులు యజమానుల వద్ద నుంచి ఆర్సి, ఆధార్ కార్డులు తీసుకుంటారు. ప్రజలు ఈ దళారుల మాటలు నమ్మి డబ్బులు ఇచ్చి బైకులు కుద పెట్టుకుంటున్నారు. కొన్ని నెలల తర్వాత దళారులు ప్రజలను భయపెట్టి తిరిగి బైకులు గుంజుకుంటున్నారు అనే ఆరోపణలు ఉన్నాయి.దళారుల మాయలు.. మోసపోతున్న



ప్రజలుఈ దళారుల మాయలు అంతా ఇంతా కాదు. బైకును కుదబెట్టే యజమాని వద్ద నుంచి పది రూపాయల వడ్డీ ఇస్తేనే మేము కుద పెట్టుకుంటామని చెబుతున్నారు. వారి వద్ద నుంచి ప్రాంసరీ కాగితాలపై సంతకాలు పెట్టి తీసుకుంటున్నారు. ఆపద ఉండడంతో ఆ యజమాని దిక్కు దూతని పరిస్థితిలో వాహనాలను అప్పజెప్తున్నారు. అనంతరం ఆ బైకును లేదా కారును అమాయకమైన ప్రజలకు ఐదు రూపాయల వడ్డీ ఇస్తామని చెప్పి వారి వద్ద తాకట్టు పెడుతున్నారు. వారికి ఎలాంటి వడ్డీ రాయకుండా ఖాళీ ప్రాంసరీ నోట్లపై సంతకాలు చేసి ఇస్తున్నారు. ఈ దళారుల మాటలు నమ్మి అమాయక ప్రజలు మోసపోతున్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని ఈ దందా అని కొనసాగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

## భక్తికి, త్యాగానికి, సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక

**- చండూర్ మున్సిపల్ చైర్మన్.. డాక్టర్ కోడి శ్రీనివాసులు**



**చండూరు మే 27( ప్రజా దర్బార్)** బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర,సోదరీమణులకు చండూర్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచించారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని అన్నారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# బంధువులే ఇంటి దొంగలు..!

**- మహిళా మేడలో నుంచి పుస్తెలతాడు కమ్మలు చోరీ..!!**

**- నిందితురాలి అరెస్టు రిమాండ్ కు తరలింపు.**

**- కేసును చేదించిన పోలీసులను అభినందించిన ఎసిపి సుదానందం**



**హుస్నాబాద్, మే 27** ప్రజాదర్బార్హుస్నాబాద్ మండలం పోతారం (యస్) గ్రామంలో ఇంటి ముందు వరండా లో నిద్రిస్తున్న మహిళా మెడ లో నుండి బంగారు పుస్తెల తాడు, చెవి కమ్మలు మరియు చైన్ గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినారని సమాచారం రాగా హుస్నాబాద్ యస్. ఐ. లక్ష్మా రెడ్డి తన సిబ్బంది తో నేర స్థలానికి వెళ్లి అక్కడే భాదితురాలు బొయిని మంజుల నుండి ధరఖాస్తు తీసుకొని కేసు నమోదు చేసి విచారించగా విచారణలో బాధితురాలి యొక్క స్వంత చెల్లె అయిన బొయిని విజయ భారతి మరియు ఆమె నాల్గవ అక్క కూతురు (మైనరు) సహాయంతో భాదితురాలు ఇంటి ముందు వరండాలో గాడ నిద్రలో ఉన్న సమయంలో అర్ధరాత్రిర సమయంలో వైరు కట్టర్ ద్వారా బాధితురాలి యొక్క మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడు, బంగారు చైన్ కట్ చేసి, తర్వాత ఎవరికీ అనుమానం రాకుండా బయటి వాళ్ళు ఎవరో దొంగతనం చేసినట్లు నమ్మించడానికి నాల్గవ అక్క కూతురు (మైనరు) యొక్క చెవి కమ్మలు కూడా తీసి మొత్తం కలిపి ప్లాస్టిక్ కవర్ లో పెట్టి ఇంటి ముందు ఉన్న లంద గోళం కింద దాచి పెట్టినట్లు తేలగా నిందితురాలని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.కేసును త్వరగా చేదించడంలో ప్రతిభ కనబర్చిన హుస్నాబాద్ సి.ఐ. కొంద్రు శ్రీను, యస్.ఐ. పాకాల లక్ష్మా రెడ్డి, మరియు సిబ్బంది కానిస్టేబుల్ నీలం సంపత్, నంగునూరి నరేష్ లను హుస్నాబాద్ ఎ.సి. పి. సౌదారపు సదానందం అభినందించారు.

# ఉద్యోగం ఇప్పిస్తామంటూ యువకుడిని మోసం చేసిన వ్యక్తి పై కేసు..

**- నకిలీ అపాయింట్మెంట్ ఆర్డర్ ఇచ్చి రూ.20 వేల వసూలు..**

**- బోథ్ సిఐ డి గురుస్వామి..**



**బోథ్, ప్రజాదర్బార్ మే 27:**బోథ్ మండలం పోచెర గ్రామానికి చెందిన అల్లాడి రాకేష్ అనే యువకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికి డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు బుధవారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బోథ్ సీఐ డి గురు స్వామి తెలిపారు.ఫిర్యాదు ప్రకారం, నిర్మల్ జిల్లాకు చెందిన నిందితుడు పాలంకర్ గంగాధర్ స్కూల్లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి నకిలీ అపాయింట్మెంట్ ఆర్డర్ ఇచ్చి ఫోన్పే ద్వారా రూ.20,000/- వసూలు చేసినట్లు తెలిపారు. అనంతరం ఉద్యోగం ఇవ్వకుండా ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి మోసం చేసినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఉద్యోగాల పేరుతో డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా బాధితులు ఉంటే నిర్భయంగా జిల్లా పోలీసులను సంప్రదించవచ్చని తెలిపారు. ఉద్యోగాలు ఊరికే రావని, ప్రభుత్వ ఉద్యోగాలు నోటిఫికేషన్ ద్వారా నింపబడతాయని తెలిపారు.ఇందులో బోథ్ ఎస్ఐ వి పురుషోత్తం, సిబ్బంది ఉన్నారు.

# మేడిగూడలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...

**- పంట గోదాంలకు తరలించే రవాణా ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశం..**





**ఆదిలాబాద్ రూరల్, ప్రజాదర్బార్ మే 27:**పంట కొనుగోళ్లతో పాటు గోదాంలకు తరలించే రవాణా ప్రకియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. బుధవారం సాత్నాల మండలం మేడిగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కేంద్రానికి వస్తున్న పంట దిగుబడులు, ప్రస్తుత కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సేవలపై ఆయన అక్కడి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. యార్డ్లో జరుగుతున్న వివిధ పనుల పురోగతిని స్వయంగా అడిగి తెలుసుకున్న కలెక్టర్, కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అధికారులకు సూచనలు చేస్తూ, మార్కెట్ యార్డ్కు పంటను తీసుకువచ్చే రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పంట కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలని, గిడ్డంగులకు తరలించేలా రవాణా చర్యలు వేగవంతం చేయాలని, రైతులకు చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీలో మండల ప్రత్యేక అధికారి రామ్ ప్రసాద్, తహసీల్దార్ జాదవ్ రామారావు, ఎంపిడిఓ వెంకటరాజు ,ఏవో రాథోడ్ కైలాష్, సర్పంచ్ లక్ష్మీ భాయి, స్థానిక మార్కెట్, రెవెన్యూ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ కొలి ప్రధానికి ఘన నివాళులు



**మిర్యాలగూడ. మే 27, ప్రజాదర్బార్:-** దేశ తొలి ప్రధానమంత్రిగా దేశాన్ని పారిశ్రామికంగా, సాంకేతికంగా అభివృద్ధి చేయడంతో పాటు దేశపురో అభివృద్ధికి పండిట్ జవహర్ లా ల్ నెహ్రూ చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ ఆర్ ) అన్నారు. నెహ్రూ 62వ వర్ధంతి సందర్భంగా తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ లౌకికవాదం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణతో పాటు ఐఐటీలో ఏర్పాటుతోపాటు సాంకేతికతను ఎయిమ్స్ ఏర్పాటు చేసి వైద్య పరంగా దేశానికి అత్యుత్తమైన వైద్య సేవలు అందించడం భారీ ప్రాజెక్టులు, పరిశ్రమల ఏర్పాటు కు ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. దేశ సమగ్ర,సర్వతో ముఖా భివృద్ధికి నెహ్రూ చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధికి నాయకులు, యువత పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ రుణాల్ రెడ్డి, సర్పంచ్ అందుగుల వెంకటయ్య, నాయకులు ఇంద్ర పల్లి శ్రీనివాస్, బిఎల్ అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**



**బెజ్జంకి,మే 27 (ప్రజాదర్బార్):**ప్రతీ ఒక్క కార్యకర్త బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు.మండల కేంద్రంలోని మండల భారత రాష్ట్ర సమితి పార్టీ మండల కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు.బిఆర్ఎస్ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు,కార్యకర్తలు అయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ బిఆర్ఎస్ కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ జడ్పిటిసి శ్రీమతి కనగండ్ల కవిత-తిరుపతి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చు రాజయ్య,సర్పంచ్ లు తాళ్లపెల్లి భీమయ్య,ఉప సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు దీటి బాలనర్సు,బెజ్జంకి ఉప సర్పంచ్ దుమాల మహేష్,సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్,చింతకింది శ్రీనివాస్ గుప్తా,ముక్కిస తిరుపతి రెడ్డి,చేలుకల తిరుపతి రెడ్డి,వార్డ్ సభ్యులు,గ్రామ శాఖ అధ్యక్షులు,మండల, గ్రామ స్థాయి నాయకులు,ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహం చట్టరీత్యా నేరం

**-బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్ నాశనం చేస్తాయి**

**-కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, చెరుపల్లి ముత్యాలు**



**హాలియా ప్రతినిధి మే 27(ప్రజాదర్బార్):-**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన ప్రజా పాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలు - చట్టరీత్యా నేరం కార్యక్రమం హాలియా మున్సిపాలిటీలో 1,2,3,9 వార్డులను కలిపి రెండో వార్డు పరిధిలో అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, 2వ వార్డు కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ - సైదులు, 9వ వార్డు కౌన్సిలర్ చెరువుపల్లి ముత్యాలు హాజరై మాట్లాడుతూ బాల్యవివాహాలు పిల్లల భవిష్యత్తును వారి ప్రాథమిక హక్కులను పూర్తిగా నాశనం చేస్తాయి. చిన్న వయసులో పెళ్లి చేయడం వలన అమ్మాయిల చదువు దూరమై తీవ్రమైన ఆరోగ్య సమస్యలు బారిన పడతారు. ఇది శారీరిక మానసిక ఎదుగుదలకు దెబ్బతీసి వారి పేదరికంలోనే ఉంచేస్తుంది. బాల్య వివాహాలను అడ్డుకోవడం మన అందరి సామాజిక బాధ్యత.18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాలు లోపు బాలురుకి పెళ్లి చేయడం చట్ట విరుద్ధం గుర్తు చేశారు.మైనర్ బాలికలకు బారులకి వివాహాలు జరిపించం అని తీర్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మురళి అయ్యగారు, సత్యనారాయణ రాజు, అంగన్వాడి టీచర్స్, వార్డ్ ఆఫీసర్లు, బుక్ కీపర్లు, ఆశ వర్కర్స్, ఆయాలు, వార్డు ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రమాబాయి వర్ధంతి వేడుకలు




**మిర్యాలగూడ, మే 27 ప్రజాదర్బార్ :-** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమా బాయి వర్ధంతి వేడుకలను బుధవారం ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ జాడీ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడిన పలువురువక్త లు ప్రపంచ మేధావిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గుర్తింపుకు వెన్ను తట్టి ప్రోత్సహించిన ధీరవనిత ఆమె అన్నారు. కడు పేదరికంలో సైతం కుటుంబ భారాన్ని మోస్తూ తన భర్త ఉన్నత ఆశయాల ను నెరవేర్చడంలో ఎన్నో ఇబ్బందులు ఎదురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో ముందుకు నడిచారన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, సంఘం జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్, జిల్లా విజిలెన్స్డ మానిటరింగ్ కమిటీ సభ్యులు దిలాపురం సర్పంచ్ బెజ్జం సాయి, చిలుకూరి అభినయ్, మాళోతు దశరథ నాయక్, నర్స య్య, సైదులు, కరుణాకర్, జోజి, రవి, బంటు వెంకటేశ్వర్లు, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత - స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిశోర్ ఐఏఎస్



**చిట్యాల మే 27 (ప్రజాదర్బార్)**రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక ప్రాధ్యానత ఇస్తున్నదని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ ఐఏఎస్ అన్నారు.బుధవారం ఆయన చిట్యాల మండలం, చిన్నకాపర్తి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ,జల శక్తి అభియాన్ జన్ బాగీదారి కార్యక్రమాల ను పరిశీలించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16.20 లక్షల మంది ఉపాధి హామీ కూలీలు పనిచేస్తుండగా, నల్గొండ జిల్లాలో 1.20 లక్షల మంది పనిచేస్తున్నారని అన్నారు. ఉపాధి కూలీల నమోదులో రాష్ట్రంలో ముందంజలో ఉన్న నల్గొండ జిల్లాను జిల్లా కలెక్టర్ ను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.మహిళా సంఘాలకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందించేలా ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.870 కోట్లు, మహిళల కోసం ఆర్టీసీ బస్సుల నిర్వహణకు రూ.1300 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అన్ని గ్రామపంచాయతీ భవనాలను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.చిన్నకాపర్తి చెరువును పరిశీలించి,ఉపాధి పనుల్లో తీస్తున్న మట్టిని రైతుల పొలాల్లో వేయడం వల్ల భూమి సారవంతం అవుతుందని తెలిపారు.గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ నిధులను వినియోగించాలని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతి నెల మొదటి తేదీన జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.జూన్ 12న పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇంకుడు గుంతల నిర్మాణంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని,చిన్నకాపర్తి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, ప్రస్తుతం ఉన్న 800 కుటుంబాల్లో ఉపాధి హామీ కూలీల సంఖ్యను 500కు పెంచాలని చెప్పారు .గ్రామపంచాయతీ నర్సరీని సందర్శించి ద్రాక్ష, కాకర, చింత, అశ్వగంధ, కరివేపాకు, నేరేడు, బాదం, రాగి, మామిడి వంటి మొక్కలను పరిశీలించారు. గ్రామంలో రహదారులు, హెల్త్ సెంటర్, మహిళా సంఘాల భవనాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఐఏఎస్ మాట్లాడుతూ చిన్నకాపర్తి గ్రామంలో ఉపాధి పథకాల అమలుపై ప్రత్యేక



చర్యలు చేపట్టామని తెలిపారు.ఉపాధి కూలీలకు తాగునీరు,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు,టెంట్లు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.ఉపాధి హామీ పథకం లో జిల్లాకు జాతీయ అవార్డు రావడం గర్వకారణమని జల సంచాయ్ జన భాగీ దారి పథకంపై మే11 నుంచి జూన్ 10 వరకు ఆరు నియోజకవర్గా ల్లో నాలుగు బృందాలతో ప్రచార రథాలు తిరుగుతూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాయని తెలిపారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ వెంట స్పెషల్ కమిషనర్ లక్ష్మి, జాయింట్ కమిషనర్ నరసింహులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, ఏపీ డి నరసింహారావు, జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్, ఎమ్మార్వో విజయ్ కుమార్,ఇన్చార్జ్ ఎంపీడీవో జి మనోహర్, ఎంపీఓ కోటేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాని షరీఫ్,అదనపు ఆర్ఐ అమర్నాథరెడ్డి,ఏపీఓ శ్రీలత, ఏపీఎం శ్రీదేవి,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు మాధవి, గ్రామ సర్పంచ్ సుందర్, పంచాయతీ సెక్రటరీలు తదితరులున్నారు.

## క్యాన్సర్ చికిత్సలకు అత్యాధునిక టెక్నాలజీ

**మిర్యాలగూడ, మే 27 ప్రజాదర్బార్ :-** అన్ని రకాల క్యాన్సర్ చికిత్సలకు అత్యధిక టెక్నాలజీ అందుబాటులో ఉందని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి చెందిన ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ సుమంత్ కుమార్ అన్నారు.బుధవారం మిర్యాలగూడలో స్థానికంగా విలేకరుల సమావేశంలో డాక్టర్ సుమంత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం క్యాన్సర్ రోగాలకు అనేక రకాల క్యాన్సర్ చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నాయని, అందరికీ ఒకే విధమైన చికిత్స అవసరం ఉండదని అన్నారు. ప్రతి వ్యక్తి పరిస్థితిని బట్టి చికిత్స నిర్ణయించబ డుతుందన్నారు. చికిత్స ముఖ్య ఉద్దేశాలు క్యాన్సర్‌ను పూర్తిగా నియంత్రించడం లేదా తగ్గించడం, రోగి జీవిత నాణ్యత, మెరుగుపర చడం,చికిత్స వల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్స్ తగ్గించడం, అవసరమైన చికిత్సను తగ్గించకుండా, సైడ్ ఎఫెక్ట్స్ ను మినిమైజ్ చేయడం, ఆధునిక టెక్నాలజీ ప్రయోజనాలు అని అన్నారు.ప్రస్తుతం ఆసుపత్రుల్లో హైలీ అడ్వాన్స్, న్యూ టెక్నాలజీ రేడియేషన్ మెషిన్ హైపర్ సైట్ ఉపయోగిస్తున్నారన్నారు.ఈ కొత్త పద్ధతుల వల్ల ట్రీట్మెంట్ మరింత అడ్వాంటేజస్ కలిగిస్తోందని తెలిపారు. రేడియేషన్ ట్రీట్మెంట్ ప్రత్యేకతలు క్యాన్సర్ ఉన్న భాగాన్ని మాత్రమే టార్గెట్ చేసి చికిత్స చేయడం వలన చుట్టూ ఉన్న మామూలు కణజాలానికి నష్టం తక్కువగా ఉంటుందని తెలిపారు ట్రీట్మెంట్ చాలా ఖచ్చితంగా ప్రేసిషన్ గా ఇవ్వబడుతుందని అన్నారు.తాను మిర్యాలగూడ సూర్య ల్యాబ్ లో ప్రతి 2,4 వ బుధవారం మిర్యాలగూడ పట్టణంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి, మార్కెటింగ్ టీం మేనేజర్ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ







**నల్లగొండ మే 27 (ప్రజాదర్బార్)** ప్రజలకు మరింత చేరువగా పోలీసింగ్ సేవల అందించాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు.నల్లగొండ 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ పరిపాలన, శాంతి భద్రతల నిర్వహణ, నేర నియంత్రణ చర్యలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా స్టేషన్‌లో నమోదైన వివిధ కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, కేస్ డైరీలు, పెండింగ్ కేసుల వివరాలు, కోర్ట్ డిస్పోజల్ రికార్డులు, వారంట్ అమలు స్థితి తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. క్రైమ్ ప్రాపర్టీ రూమ్‌లో భద్రపరిచిన కేసు సంబంధిత వస్తువులు, స్వాధీనం చేసుకున్న సామగ్రి, వాహనాల నిర్వహణను తనిఖీ చేసి వాటిని శాస్త్రీయ పద్ధతిలో భద్రపరచాలని సూచించారు. కోర్ట్ రికార్డ్ రూమ్ నిర్వహణను పరిశీలించి కేసు పత్రాలు సక్రమంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.రాత్రి వేళల్లో బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ పార్టీలు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పట్టణంలో రద్దీ ప్రాంతాలు, విద్యాసంస్థలు, బస్టాండ్‌లు, మార్కెట్ ప్రాంతాలు, బ్యాంకుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనుమానిత వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలపై తరచూ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని,శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి, డ్రగ్స్, జూదం, అక్రమ మద్యం, ఈవ్‌టీజింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాల పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు.మహిళలు, వృద్ధులు, విద్యార్థుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మహిళా సంబంధిత ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత పెంచి నేర నియంత్రణలో సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించాలని తెలిపారు.పోలీస్ అధికారులు, స్టేషన్ సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఎస్పీ, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డ్ లు ప్రకటించారు.ఎస్పీ వెంట డీఎస్పీ శివరాం రెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవరావు, ఎస్బి సీఐ ఆది రెడ్డి, డిసిఆర్బి సీఐ శ్రీను నాయక్, 2 టౌన్ ఎస్.ఐ సైదులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత


**- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**- కూకట్‌పల్లి డిపో నుంచి 60 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభం**




**కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :** ప్రజా రవాణాలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కూకట్‌పల్లి డిపో విస్తరణలో భాగంగా ఐదు ఎకరాల స్థలంలో కొత్త డిపో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. నగరంలో కొత్త కాలనీలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజా రవాణా వ్యవస్థను కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి చెప్పారు. కూకట్‌పల్లి డిపోకు 60 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించిన సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీలో అనేక సంస్కరణలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో 545 ఈవీ బస్సులు నడుస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మరో 2,200 ఈవీ బస్సులను ప్రవేశపెట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా బండి రమేష్ పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు కొత్త బస్సుల కొనుగోలు ద్వారా మహిళలను యజమానులుగా నిలబెట్టామని రమేష్ అన్నారు. కూకట్‌పల్లి ప్రాంతాన్ని కాలుష్య రహిత ప్రాంతంగా మార్చేందుకు ఇకపై ఈవీ బస్సులు కీలక పాత్ర పోషిస్తాయని రమేష్ పేర్కొన్నారు. ఆర్టీసీ సంస్థ అభివృద్ధి కోసం ప్రతి ఉద్యోగి కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే కార్మికుల సమస్యలన్నీ పరిష్కారమవుతాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్యం శ్రీరంగం, పి.నాగిరెడ్డి, పుష్పారెడ్డి, శేరి సతీష్ రెడ్డి, కెపిహెచ్బీ డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నష్టపోకుండా ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు సూచన



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మే 27 (ప్రజా దర్బార్)** తెలంగాణ .రాష్ట్రవ్యాప్తంగా వరి కొనుగోళ్ల పురోగతి, కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతులకు చెల్లింపులు, ధాన్యం నిల్వలు, రవాణా ఏర్పాట్లు, అకాల వర్షాల ప్రభావం నేపథ్యంలో చేపడుతున్న చర్యలపై హైదరాబాద్ నుండి జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం రాత్రి 8 గంటలకు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను జూన్ 15వ తేదీ నాటికి పూర్తి చేస్తామని, నాగర్ కర్నూల్ జిల్లాలో వరి కొనుగోళ్ల కోసం చేపట్టిన ప్రత్యేక ఏర్పాట్లు, కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ధాన్యం సేకరణ పురోగతి, అకాల వర్షాల ప్రభావంతో తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ సమగ్ర వివరాలను మంత్రి, రాష్ట్ర మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు.రాత్రి జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో వరి ధాన్యం తడిసిన పరిస్థితి ఏర్పడిందని కలెక్టర్ తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేలా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు వివరించారు. రైతులు నష్టపోకుండా ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్రత్యేక చర్యలు చేపట్టామని, ధాన్యం రక్షణ కోసం టార్పాలిన్లు, నిల్వ సదుపాయాలు, వేగవంతమైన తరలింపు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. హమాలీల అందుబాటు, గన్నీ



బ్యాగుల సరఫరా, ధాన్యం నిల్వకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. రైతులు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎక్కడా ఆటంకాలు తలెత్తకుండా రెవెన్యూ, సివిల్ సప్లై, వ్యవసాయ, మార్కెటింగ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ప్రత్యేక అధికారులను నియమించి రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్ ,దేవ సహాయం సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కూకట్పల్లి నియోజకవర్గానికి అధికంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలి

**- ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :** గత ప్రభుత్వ హయాంలో కైతలపూర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ళలో 62 ఇళ్లను అమృత నగర్ తండా వాసులకు మంత్రి శ్రీధర్ బాబు , ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గార్ల చేతుల మీదుగా బుధవారం ఇళ్ల పట్టాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఫతేనగర్ లో నిరుపేదలైనటువంటి అమృత నగర్ తండావాసులు ఎంతో దుర్భర స్థితిలో ఉండేవారని, ఈ నేపద్యంలోనే గత ప్రభుత్వంలో అక్కడున్న 67 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించామని... ఇప్పుడు మిగిలిన 62 మంది లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందని అన్నారు...గత ప్రభుత్వంలో కట్టిన డబుల్ బెడ్రూం ఇళ్ళు దాదాపు 40 వేలు ఉన్నాయని.. అవి కూడా విడతల వారీగా కేటాయిస్తూ..కూకట్పల్లి నియోజకవర్గంపై లో నిరుపేదనైనటువంటి వారికి కేటాయించాలని కోరారు. ఖైతలాపూర్ లో డబల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించే సమయంలో స్థానిక గ్రామస్థులు అడ్డుపడగా వారికి పది శాతం ఇళ్లను కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందనీ వారికి కూడా ఇల్లు మంజూరు చేయాలని కోరారు. కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో పనిచేస్తున్న విలేకరులకు గతంలో ఇళ్ల స్థలాల పట్టాలు జారీ చేసినప్పటికీ స్థలాలు మాత్రం ఇవ్వలేదని, వారికి డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్



చేశారు. ఖైతలాపూర్ ఇళ్లకు బంజారా భవన్ అనే పేరును పెట్టడంతో పాటు స్థానికంగా కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని కోరారు. అలాగే... చాలామందికి ఇందిరమ్మ ఇల్లు అంటే డబల్ బెడ్ రూమ్ ఇల్లు అన్న అభిప్రాయం లో ఉన్నారని.. దీనిపై అధికారులు సమగ్రంగా వారికి వివరించాలని తెలిపారు. ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి మంచినీరు, డ్రైనేజ్ వ్యవస్థ ఎప్పటికీ ఇబ్బంది లేకుండా చూడాలని మంత్రి శ్రీధర్ బాబుని కోరడం జరిగింది. దీనికి మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించడం జరిగింది....ఈ కార్యక్రమంలో కలెక్టర్ మను చౌదరి, జోనల్ కమిషనర్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# పోచంపల్లి హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్‌కు సన్నాహాలు

**-హైదరాబాద్ హైటెక్స్‌లో జూన్ 5--7 వరకు చేనేత ఉత్పత్తుల భారీ ప్రదర్శన**

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ**

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మే 27:**యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత కార్మికులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక చొరవతో హైదరాబాద్ హైటెక్స్ ప్రాంగణంలో జూన్ 5, 6, 7 తేదీల్లో "థ్రెడ్.పోచంపల్లి హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్" నిర్వహించనున్నారు.ఈ ప్రదర్శనలో 100 చేనేత స్టాల్స్‌తో పాటు శ్రీశక్తి సంఘాల స్టాల్స్



కూడా ఏర్పాటు చేయనున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో తయారయ్యే పోచంపల్లి హ్యాండ్లూమ్ ఉత్పత్తులకే ఇందులో ప్రధాన ప్రాధాన్యం ఇవ్వనున్నారు.చేనేత కార్మికుల నైపుణ్యాన్ని దేశవ్యాప్తంగా పరిచయం చేయడంతో పాటు వారికి ప్రత్యక్ష మార్కెట్ అవకాశాలు కల్పించడం ఈ ఎగ్జిబిషన్ ముఖ్య ఉద్దేశ్యం.ఈ కార్యక్రమానికి వ్యవసాయ,సహకార మరియు చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ముఖ్య అతిథిగా ఆహ్వానించగా,ఆయన చేతుల మీదుగా ఎగ్జిబిషన్ పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది.

# వరిసాగు చేసి అధిక లాభాలు పొందాలి

**మిర్యాలగూడ, మే 27 ప్రజాదర్బార్:-** త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్లో రైతులు ఎక్కువగా సన్న రకం వరి సాగు చేసి అధిక లాభాలు గడించాలని మిర్యాలగూడ ఇంచార్జి ఏ డీ ఏ ఋష్యేంద్రమణి అన్నారు. బుధవారం పట్టణంలోని తెలంగాణ సీడ్స్ తదితర విత్తన విక్రయ కేంద్రాలలో ఆమె తనిఖీలు చేసి మాట్లాడారు. వానాకాలం పంటలసాగులో భాగంగా 8 రకాల వరి వంగడాలను మాత్రమే సాగు చేయాలని కోరారు. వాటిలో 140నుంచి 150 రోజులలో కోతకు వచ్చే బిపిటీ 6204 సాంబమసూరి రకం, 120 నుంచి 125 రోజులకు కోతకు వచ్చే తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్-15048), 120 నుండి 125 రోజులలో కోతకొచ్చే కెఎన్ఎం 1638, 130 నుండి 135 రోజుల పంట జైశ్రీరాం, 135 నుండి 140 రోజులకొచ్చే హెచ్ఎంటీ, సోనా, 125నుండి 136 రోజులకు వచ్చే డబ్ల్యూజిఎల్ 962, 140



నుండి 145 రోజులకు డబ్ల్యూజిఎల్ 44(సిద్ధి), 120 నుండి 125 రోజులకు వచ్చే జెజిఎల్ 1798 సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు.

# అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

### - రైతులు అధైర్య పడొద్దు.. పుకార్లు నమ్మొద్దు
### - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**నర్సాపూర్ మే 27 ( ప్రజా దర్బార్ )** :అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులు పూకార్లను నమ్మి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ రైతులకు విజ్ఞప్తి చేశారు.బుధవారం నర్సాపూర్ మండలం తుల్జారంపేట్ గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డిఓ రామకృష్ణ ,తాసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు.అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశించారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. మంగళవారం పడిన అకాల వర్షాలకు జిల్లా వ్యాప్తంగా 400 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిందని రిపోర్ట్ ఉందని, వరి ధాన్యం కింది భాగం నడిపోయిందని దాని ఆరబెట్టి తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపించి రైతులకు న్యాయం చేస్తామన్నారు.మధ్యానం సివిల్ సప్లై అధికారులు ఇచ్చిన రిపోర్టు ప్రకారం 250 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లు కు తరలించామన్నారు. మిగతా తడిసిన ధాన్యాన్ని ఈరోజు సాయంత్రం కల్లా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తామన్నారు.అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసిన రైతులు అధైర్య పడద్దని ప్రభుత్వ శాఖలన్నీ ధాన్యం కొనుగోలుపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉన్నాయి అన్నారు. రైతులు ఎవరు పుకార్లను నమ్మి మధ్యవర్తులను ఆశ్రయించద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

# తడిసిన వడ్లను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

### - బిఆర్ఎస్ యువ నాయకులు పాపోల్ల రాజు



**మర్కూక్ మే 27 (ప్రజాదర్బార్)** :సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షంతో రైతుల గుండెల్లో కోత మిగిల్చింది. కొనుగోలు కేంద్రాల్లో, కల్లాల్లో ఆరబోసిన వడ్లు, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు ఒక్కసారిగా కురిసిన వర్షానికి తడిసి ముద్దయ్యాయి. కండ్ల ముందే పంట నీపాలవడంతో రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. ఈ పరిస్థితిపై బిఆర్ఎస్ యువ నాయకులు పాపోల్ల రాజు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రోజు వారు తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, బాధితులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా పాపోల్ల రాజు మాట్లాడుతూ, అకాల వర్షంతో రైతులు కోలుకోలేని విధంగా నష్టపోయారని, కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో



తడిసిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. తక్షణమే స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తడిసిన వడ్లను, మొక్కజొన్నలను, సన్‌ఫ్లవర్ (పొద్దుతిరుగుడు) పంటను ఎలాంటి కొర్రీలు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు తగిన ఆర్థిక సాయం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# లారీలు రాక.. ధాన్యం పోకలి

### - రోడ్డెక్కిన రైతులు - ఆలస్యంతో వర్షార్పణం -రెండు గంటల పాటు రోడ్డుదిగ్బంధం -తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనాలి - రైతుల డిమాండ్





**కొడిపల్లి... మే 27:(ప్రజాదర్బార్)**ఆరు కాలాల కష్టం చేసి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ కౌడిపల్లి మండల పరిధిలోని వెంకటరావుపేట్ రైతులు బుధవారం 765డీ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. లారీలు అందుబాటులో లేకపోవడం, మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాలు కురుస్తుండటంతో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసి నష్టపోతుందని, అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమని రైతులు మండిపడ్డారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ధర్నా దాదాపు రెండు గంటల పాటు కొనసాగడంతో జాతీయ రహదారిపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై అమరేందర్ రెడ్డి ఘటనాస్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. ఎమ్మార్వో, డీఎంఎస్ఓలు వచ్చి హామీ ఇస్తేనే ధర్నా విరమిస్తామని రైతులు భీష్మించడంతో కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అనంతరం పోలీసులు రైతులను శాంతింపజేయడంతో ఆందోళన విరమించారు.ఈ రాస్తారోకోలో వెంకటరావుపేట్ గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ఆలస్యం, లారీల కొరతపై రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి.

# మహిళల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం






**మిర్యాలగూడ, మే 27 ప్రజాదర్బార్:-** మహిళల సంక్షేమమే అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 40, 41 వార్డులలో వైస్ ఛైర్మన్ గుడిపాటి శిరీషనవీన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ లతో కలసి మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత, ఆత్మగౌరవానికి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మహిళల పేర్లతో వడ్డీలేని రుణాలు, ఉచిత విద్యుత్, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళల సంక్షేమం కోసం రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకురానున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పర్స వెంకటి



**అన్నపురెడ్డిపల్లి, మే 27 (ప్రజాదర్బార్ ):-**అన్నపురెడ్డిపల్లి మండల ముస్లిం సోదర సోదరీమణులకు భక్తి శ్రద్ధల తో బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పర్స వెంకటి అనంతరం వారు పండుగ ప్రత్యేకత ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ.... ఈ దుల్ అజ్ హా ప్రార్థనలు సోదర సోదరీమణులు ఒకే చోటకు చేరి పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని ఒకరిని ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవటం ఇస్లాం సంప్రదాయం లో చాలా మంచిగా జరుగుతుంది అన్నారు. ఇస్లాం ధర్మాన్ని పాటించే ముస్లింల ప్రధాన పండగలు రెండు ఒకటి రంజాన్ రెండవది బక్రీద్. ఈదుల్ అజ్ హా అని పిలిచే ఈ పండుగ ఇస్లామిక్ క్యాలెండర్ 12 వ నెలైన జుల్ హజ్జాలో వస్తుంది. ఈ నెలలోనే ముస్లింలు హజ్ యాత్రనూ చేస్తారు. రంజాన్ పండుగ జరిగిన 70 రోజుల తరువాత బక్రీద్ వస్తుంది అన్నారు. అల్లాహ్ ఆదేశం ప్రకారం ఇబ్రాహీం ప్రవక్త తన కుమారుడైన ఇస్మాయిల్ను బలి ఇవ్వడానికి సిద్దపడతాడు. ఆ సాంప్రదాయాన్ని స్మరిస్తూ ప్రపంచం లోని ముస్లింలు ఈ పండుగను జరుపు కొంటారు అన్నారు. ఈ పండుగ కు ప్రామాణికం ఖురాన్. (ఇరాన్ లో ముస్లింలు దీనిని 3వ అతి ముఖ్యమైన పండుగగా జరుపుకొంటారు.) ఈదుల్ ఫిత్ర్ (రంజాన్) లో లాగ, బక్రీద్ కూడా ప్రార్థనలు ఖుత్బా (ధార్మిక ప్రసంగం) తో ప్రారంభమౌతుంది అన్నారు. ఇ పండుగ ముస్లీంలకు ఎంతో ప్రత్యేకమైంది. త్యాగానికి ప్రతీక గా జరుపుకునే ఈ పండుగ పవిత్రమైన పండుగల్లో ఒకటి. ఈ బక్రీద్ పండుగనే ఖుర్బీనా పండుగ లేదా ఈద్ అల్-అధా అని కూడా పిలుస్తారు. రంజాన్ తర్వాత వచ్చే ఇస్లామిక్ క్యాలెండర్ లో ముఖ్యమైన నెలల్లో ఈ నెల ఒకటి అన్నారు. ప్రవక్త ఇబ్రహీం తన కొడుకైన ఇస్మాయిల్ ను కత్తితో మెడను కోస్తున్నట్టుకు ఒక రోజు కళ వస్తే ఆ అల్లాహ్ తన కొడుకునే కోరుతున్నాడేమోనని భావించి తన కొడుకును బలి ఇవ్వడానికి సిద్దపడతాడు. ఇబ్రహీం త్యాగాన్ని మెచ్చిన అల్లాహ్ ప్రాణ త్యాగం వద్దని ఏదైనా జీవిని బలి ఇవ్వాలని కోరతాడు. ఇబ్రహీం భక్తికి, త్యాగానికి గుర్తుగా ఆయనను సత్కరించేందుకే ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు ఈ పండుగను జరుపుకుంటారు. అల్లాహ్ కు నైవేద్యం సమర్పించిన తర్వాత గొర్రె పిల్లను మూడు భాగాలుగా చేసి కొంత భాగం కుటుంబానికి, ఇంకొంత భాగం స్నేహితులకు, ఇంకొంచెం పేదలకు, అవసరమైన వారికి పంచి పెడతారు. ఈ మాంసం తో మటన్ కీమ్, మటన్ కుర్మా, మటన్ బిర్యానీ, కీర్, షీర్ కుర్మా వంటి వంటకాలను విందుగా రెడీ చేసి ఆరగిస్తారు అన్ని వారు తెలియ జేశారు.

# అయ్యో రైతన్న ఏమిటి నీ పరిస్థితి అన్న

### - పండించిన పంటను కొనే దిక్కు లేదు
### - తడిసిన ధాన్యాన్ని వెంటనే విక్రయించాలి రైతుల డిమాండ్





**వెల్దుర్తి మే 27 ప్రజా దర్బార్**ఆరుగాలం పండించిన పంటను అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కుప్పలుగా పెట్టి ఎప్పుడు కొంటారని ఎదురుచూస్తున్న రైతులను మంగళవారం రాత్రి అకాల వర్షాలు రైతన్న లా నడ్డి విడిచినంత పనైపోయింది మంగళవారం రాత్రి భారీ ఈదురుగాలులతో అకాల వర్షాల కారణంగా కళ్ళల్లో ఉన్న ధాన్యం మొత్తం తడిసి ముద్దయిపోయింది గత నెల రోజులుగా కళ్ళల్లో ఒత్తులు వేసుకొని ఎప్పుడు ఎప్పుడు కొంటారు అని ఎదురుచూస్తున్న ఈ తరుణంలో పోసిన ధాన్యం రైతుల కళ్ళముంగటే ముద్దవ్వడంతో లబోదిబోమం టున్నారు చేసేదేమీ లేక నీరునంత కాలువల ద్వారా మళ్లించి బయటకు పార దోలుతున్నారు ఉప్పు లింగాపూర్ గ్రామంలో ఆగ్రహించిన రైతులు ధాన్యం బస్తాలను పెట్రోల్ పోసి తగలబెట్టి తన నిరసన తెలిపారు ఘటనా స్థలానికి ఎస్సై చేరుకొని ఎంత నచ్చజెప్పిన రైతులు వినకుండా వెల్దుర్తి ఉప్పు లింగాపూర్ ప్రధాన రహదారిపై బైఠాయించి వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు ఇప్పటికైనా రెవెన్యూ యంత్రాంగం స్పందించి పండించిన పంటను త్వరితగతిన కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు ఈ కారణాలన్నింటికీ ప్రభుత్వ వైఫల్యమే కారణమని ముందస్తు కార్యాచరణ లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి నెలకొన్నదని పలువురు రైతు సంఘాల నేతలు అభిప్రాయపడుతున్నారు ఇప్పటికైనా కొనుగోల వేగవంతం చేసి రైతన్నలను ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు తెలుపుతున్నారు

# పోష్ యాక్ట్‌పై అవగాహన కార్యక్రమం

### -పని ప్రదేశాల్లో మహిళల రక్షణపై అధికారులకు శిక్షణ







**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మే 27:**యాదాద్రి భువనగిరి జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోష్ యాక్ట్,బాల్య వివాహాల నిరోధంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్వో జయమ్మ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై వేధింపుల నివారణకు ఏర్పాటు చేసిన లోకల్ కంప్లైంట్,ఇంటర్నల్ కమిటీలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని సూచించారు.అనంతరం జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థల్లో పోష్ కమిటీలు ఏర్పాటు చేసి షీ-బాక్స్‌లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు.మహిళా శిశు సంక్షేమ,పోలీస్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్చువల్ శిక్షణలో 280 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.కార్యక్రమంలో అధికారులు, సీడీపీవోలు,అంగన్‌వాడీ సిబ్బంది,సఖి,ఐసీపీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికుల మహాధర్నాను జయప్రదం చేయండి

### - సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం



**మునగాల, మే 27(ప్రజా దర్బార్)** గ్రామ పంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేసి వారికి వేతనాలను పెంచాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్య భవనంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ సంఘం దార రవికుమార్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి మల్టీపర్పస్ వర్కర్ పని విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆన్లైన్ లో గతంలో నమోదు కాని పేర్లను నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వమే కార్మికుల వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని, బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ పంచాయితీ కార్మికుల మహాధర్నా జూన్ 1 న మండల కేంద్రం వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిపి వర్కర్స్ జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, రవి కుమార్, ముత్తయ్య, చంద్రశేఖర్, బజార్, వెంకన్న, నర్సయ్య, రాజు, మల్సూర్, కుమారి తదితరులు పాల్గొన్నారు

# రైతులకు భరోసా ఇవ్వకుండా ఈ ఆందోళనలేంటి

### - డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ




**నర్సాపూర్ మే 27 ( ప్రజా దర్బార్ )** :ధాన్యం తడిసి రైతులు బాధల్లో ఉంటే రైతులకు భరోసా కల్పించకుండా ప్రతిపక్ష నాయకులు ఆందోళనలను చేయడం ఏంటని డీసీసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ బీఆర్ఎస్ నాయకులకు చురకలాంటించారు. బుధవారంనర్సాపూర్ నియోజకవర్గంలో పలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుంటే ప్రతిపక్ష నాయకులు కావాలని ధర్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాలకు అతీతంగా రైతులకు భరోసా కల్పించకుండా ఆందోళనలు చేస్తూ ప్రతిపక్ష నాయకులు రైతులను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు భరోసా కల్పించారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నా ఏకైక ప్రభుత్వం తమదన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సంబంధిత ఉన్నత అధికారులకు సూచించారు.అనంతరం పలు రైస్ మిల్లులను సందర్శించి గోదాములు లోడింగ్ ఆన్ లోడింగ్ పరిస్థితులను పరిశీలించారు. ఈ సారి తొందరగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వరి కోతులు ఆలస్యంగా రావడంతో లేబర్ సమస్య, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి వల్ల కొంచం ఆలస్యం అయిందన్నారు. ధాన్యం కొనుగోలు అలసత్వం వ్యవహరించిన అధికారులు ఎంతటి వారైనా సహించేది లేదని హెచ్చరించారు. గతంలో కంటే ఈ సారి పంట దిగుబడి ఎక్కువ వచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొనారు.

# తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం..

**- వాతావరణ ప్రతికూల ప్రభావంతో అకాల వర్షాలు.. - కుల్చారం, కౌడిపల్లి, టేక్మాల్, శంకరంపేట (ఎ) మండలాల్లో అధిక వర్షపాతం.. - 18 సెంటర్లలో ధాన్యం కొనుగోలు పూర్తిచేసుకుని ముగించడం జరిగింది.. - రైతులు అధైర్యపడవద్దు..... - ధాన్యం తరలింపును త్వరగా పూర్తి చేయాలి.. - హమాలీలను పెంచి లోడింగ్, అన్లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి.. - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్..**



**మెదక్ జిల్లా ప్రతినిధి, మే 27:( ప్రజా దర్బార్ )**తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం -- రైతులకు కలెక్టర్ భరోసా కల్పిస్తూ వాతావరణ ప్రతికూల ప్రభావంతో అకాల వర్షాలు పడుతున్నాయని ,రైతులు అధైర్యపడవద్దు ప్రభుత్వ యంత్రాంగం అండగా ఉందని క్షేత్రస్థాయిలో తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్. అధికారులను ఆదేశించారు.మంగళవారం, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ నగేష్ జిల్లాలోని తహసిల్దార్లు ఆర్డీవోలు, ఎంపీడీవోలు, జిల్లా పౌరసరఫరాల అధికారులతో కలిసి కలెక్టర్ గూగుల్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ ప్రతికూల ప్రభావంతోజిల్లాలో వర్షం పడడం జరిగిందని ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో. (04) వేల క్వింటాళ్ల తడిచిన ధాన్యం ఉన్నట్లు నివేదికలు అందించడం జరిగిందన్నారు. కుల్చారం, కౌడిపల్లి, టేక్మాల్, శంకరంపేట,( ఏ) మండలాల్లో అత్యధిక వర్షపాత నమోదయిందని ఈ మండలాల్లో ధాన్యం కేంద్రాలలో తడిచినట్లు వివరించారు. తడిసిన ధాన్యానికి కొనుగోలు చేసే విధంగా బాయిల్డ్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకుంటామని రైతులెవరు అధైర్యపడవద్దని కలెక్టర్ తెలిపారు.ఇప్పటివరకు 59 వేల 227 మంది రైతులు నుండి 2,76,776.600 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి . 39,879 రైతులకు గాను. 441.15 కోట్ల రూపాయలు ఎకౌంట్లోలో జమ చేశామని,18 సెంటర్లలో ధాన్యం కొనుగోలు పూర్తిచేసుకుని ముగించడం జరిగిందని వివరించారు. వాతావరణ ప్రతికూల ప్రభావం నేపథ్యంలో రైతులకు ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను అవగాహన కల్పిస్తూ ధాన్యం వర్షానికి తడవకుండా రక్షించుకునే విధంగా టార్పోలిన్స్ అందుబాటులో ఉంచాలన్నారు.కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని ఎగుమతి వేగాన్ని పెంచి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు . అకాల వర్షాలతో ధాన్యం




తడవకుండా రైతులకు టార్పాలిన్స్ అందుబాటులో ఉంచామని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టోకెన్ జారీ నుంచి మిల్లులకు తరలింపు వరకు ప్రతి అంశాన్ని పారదర్శకంగా నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. టోకెన్ పొందిన రైతుల సంఖ్య, ప్రతి టోకెన్‌కు అనుగుణంగా ఎన్ని లారీలు, ట్రాక్టర్లు పంపించారో స్పష్టమైన రికార్డులు నిర్వహించాలని సూచించారు.ధాన్యం నిల్వలు, గన్ని సంచుల లభ్యత, కాంటా పూర్తయిన తర్వాత మిగిలి ఉన్న ధాన్యం బస్తాల వివరాలు, రిజిస్టర్ నిర్వహణ, తదితర అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు ప్రతి మిల్లుకు ఏ సమయానికి వాహనాలు బయలుదేరాయో, ఇప్పటివరకు మొత్తం ఎన్ని లారీలు వెళ్లాయో, ట్రక్ షీట్‌లో నమోదు చేసిన వివరాలు సరిపోలేలా చూడాలని తెలిపారు. కేంద్రాల్లో ప్రస్తుతం ఎన్ని కళ్లాల్లో ధాన్యం నిల్వలో ఉందో, ఎన్ని వాహనాల ఎంట్రీలు నమోదయ్యాయో కూడా నిరంతరం నవీకరణ చేయాలని ఆదేశించారు.ధాన్యం తేమ శాతాన్ని టోకెన్ వారీగా నమోదు చేసి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.ఈ గూగుల్ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు, మెదక్ రమాదేవి, తూప్రాన్ జై చంద్రారెడ్డి, నర్సాపూర్ రామకృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారులు నిత్యానంద్, జగదీష్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు,తదితరులు పాల్గొన్నారు.

# వర్షం నీళ్లలో వడ్లు



**మర్కూక్ మే 27 (ప్రజాదర్బార్)**సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలో బకెట్లతో నీళు ఎత్తిపోస్తూ రైతుల ఆవేదన మర్కుక్ మార్కెట్ యార్డ్లో రాత్రి కురిసిన భారీ వర్షానికి వడ్ల కుప్పలు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. లారీలు రాకపోవడంతో ధాన్యం తరలింపు నిలిచిపోయింది. ఆరుగాలం శ్రమించిన పంట నీటిపాలు కాగా, రైతులు ఉదయాన్నే యార్డ్కు చేరుకున్నారు. ధాన్యం కుప్పల నుంచి బకెట్లతో నీటిని ఎత్తిపోస్తూ కన్నీరుమున్నీరయ్యారు. ఈ హృదయవిదారక దృశ్యం పలువురిని చలింపజేసింది. లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని సేకరించాలని అన్నారు.

## ఉట్నూర్ ఆర్డీవో గా మోహన్ సింగ్..

**- కలెక్టర్ ను కలిసి బాధ్యతల స్వీకరణ..**



**ఉట్నూర్ ప్రజాదర్బార్ మే 27:**ఉట్నూర్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా మోహన్ సింగ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ నేపధ్యంలోజిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ రాజర్షిషా ను మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ రెవెన్యూ శాఖ కార్యకలాపాలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే పాయల్ శంకర్ వి శిఖండి రాజకీయాలు..

**- చివరికి ఆయన ఎటూ కాకుండా పోతడు..**
**- పాయల శంకర్ ఒక చీటర్...**
**- ప్రెస్ మీట్ లో కంది శ్రీనివాస రెడ్డి ధ్వజం..**

**ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజాదర్బార్ మే 27:** ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ నియోజక వర్గంలో శిఖండి రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాడని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆరోపించారు.బుధవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష,ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి తదితర కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఆదిలాబాద్ ఎమ్మెల్యేగా పాయల్ శంకర్ రెండున్నరేళ్లు పూర్తి చేసుకున్నా నియోజకవర్గ ప్రజలకొరిగిందేమీ లేదని విమర్శించారు. ఎప్పుడూ హైదరాబాద్ లో మంత్రుల పేషీల్లో తిరగడం, సీయం ను కలిసి ఫోటో దిగి సీయం నావాడే మంత్రులు నావాళ్లే అంటూ ఆయన శిఖండి రాజకీయాలు చేస్తున్నాడని ఘాటుగా విమర్శించారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ లో చేరాలని ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి సిద్దంగా ఉండాలన్నారు. కాని మళ్ళీ గెలవడం ఆయన జీవితంలో సాధ్యం కాదన్నారు.కేవలం సొంత ప్రయోజనాలు, లబ్ది కోసం మాత్రమే ఆయన ప్రయత్నం తప్ప ప్రజా ప్రయోజాలకోసం మాత్రం కాదన్నారు. నిజంగా ఆదిలాబాద్ ప్రజల మీద ప్రేముంటే సీసీఐని తుక్కుకింద అమ్మనిచ్చేవారు కాదన్నారు. ఎన్నికల కంటే ముందు సీసీఐ ని తెరిపిస్తానని వాగ్దానమిచ్చిన బీజేపీ పెద్దలు ఎమ్మెల్యే మాట తప్పారని విమర్శించారు. సీసీఐ పాపం ముమ్మాటికీ పాయల్ శంకర్ దే అన్నారు.ఇష్టం వచ్చినట్టు హామీలిచ్చి ప్రజలను వంచించాం న్నారు.ఆయనవి కేవలం ఉత్తర కుమార ప్రగల్భాలు అని ఎద్దేవా చేసారు. సీసీఐ ని తుక్కుకింద అమ్ముతుంటే ఏం చేస్తున్నావని ప్రశ్నించారు. పాయల్ శంకర్ ఒక ఛీటర్ అని ఘాటైన వ్యాఖ్యలు చేసారు. పార్టీ ఆఫీస్ విషయంలో సొంత పార్టీ నే మోసం చేసిన ఘనుడన్నారు. అంతు కాకుండా సొంత పార్టీ ఎంపీ ఎదుగుదలకు కూడా అడ్డుపడుతున్నాడని ఆరోపించారు. తన హెలీక్యాప్టర్ సోకుతో ఆదిలాబాద్ పర్యటనకు వచ్చిన మంత్రులను ఇబ్బందులు పెట్టేవారన్నారు.ఆయన ఒక రాజకీయ వ్యభిచారి అని విమర్శించారు. అంతే కాకుండా మైనింగ్ మాఫియా, భూకబ్జా, బెదిరింపులతో దాదాపు 485 కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించారన్నారు.ఆయన అక్రమాలపై త్వరలోనే ఎంక్వైరీ జరుగుతుందన్నారు. కాగజ్ నగర్ లో సీయం రేవంత్ రెడ్డి పర్యటనను శ్రేణులు ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జొన్న రైతులు కూడా నిరాశ చెందవద్దని చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు చేపడతుందని




భరోసా నిచ్చారు.డిసిసి అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ... అటు బీజేపీ నేతల రాజకీయాలపై డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ భగ్గుమన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు.ఆదిలాబాద్ మున్సిపల్ కోఆప్షన్ ఎన్నికలో బీజేపీ శ్రేణులు అప్రజాస్వామికంగా వ్యవహరించారని మండి పడ్డారు.మరోవైపు గందరగోళ పరిస్థితుల కారణంగా లా అండ్ ఆర్డర్ ఇష్యూ వస్తుందన్ అనుమానంతో కోఆప్షన్ ఎన్నికను వాయిదా వేస్తున్నట్టు తాను ప్రకటించినట్టు మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తెలిపారు.ఈ సమావేశంలో ఆత్మ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖిజర్ పాషా, డీసీసీబీ డైరక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు చరణ్ గౌడ్, జీషాన్,అన్నపూర్ణ,స్వాతి, నర్మద,మాజీ కౌన్సిలర్ బండారి సతీష్, కావేటి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మీ సురక్ష యాప్ ద్వారా నేర నియంత్రణకు సహకరించండి



**అల్వాల్, మే 27 (ప్రజాదర్బార్):** మీ సురక్ష యాప్ ద్వారా మీరు నియంత్రనకు సహకరించాలని, ఇంటి యజమానులు, సీనియర్ సిటిజన్లు తమ ఇళ్లలో పనిచేసే గృహ సహాయకులు, వాచ్‌మెన్‌లు, డ్రైవర్లు, అద్దెదారులు తదితరుల వివరాలను నమోదు చేయాలని అల్వాల్ సీఐ ప్రశాంత్ తెలిపారు. బుధవారం అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధి హస్మత్‌పేట్ సత్యసాయి కాలనీలో నిర్వాసితులకు "మీ సురక్ష" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సురక్ష యాప్ సమాచారంతో నేరాల నివారణతో పాటు దర్యాప్తులో పోలీసులకు ఉపయోగపడుతుందని వివరించారు. అదేవిధంగా ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, ఓటీపీ ఫ్రాడ్లు, ఫేక్ కస్టమర్ కేర్ కాల్స్, సోషల్ మీడియా హ్యాకింగ్, యూపీఐ మోసాలపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద లింకులు, ఏపీకే ఫైల్స్‌పై జాగ్రత్తగా ఉండాలని, సైబర్ మోసాలపై వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసుల చర్యలను అభినందించారు.

# రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం

**-కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం**
**-అకాల వర్షాలకు తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనాలి**
**-రైతన్నకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది**
**-జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ:**జనగామ నియోజకవర్గంలోని కొను గోలు కేంద్రాలు, మార్కెట్ యార్డుల్లో నిల్వ ఉంచిన ధాన్యం,మక్కలు నిన్న కురిసిన అకాల వర్షాల తో పూర్తిగా తడిసిపోయాయి.రైతులు తీవ్రంగా నష్టపోయారు.తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే వెంటనే కొనుగోలు చేయాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను తాను స్వయంగా సందర్శించిన ప్పుడు బస్తాల కొరత,ధాన్యం లిఫ్టింగ్‌లో జాప్యం,కూలీల సమస్యలు తీవ్రంగా ఉన్నా యని అధికారులకు పలుమార్లు తెలపడం జరిగింది.అలాగే అకాల వర్షాలు వచ్చే సూచనలు ఉన్నాయని ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి తీసుకె ళ్లినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు.కొనుగోలు కేంద్రాల్లో కనీసం తార్పాలిన్లు, గోనె సంచులు,రవాణా సౌకర్యాలు వంటి ప్రాథమిక ఏర్పాట్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.నెల రోజులుగా రైతులు ధాన్యపు రాశుల వద్ద కాపలా కాస్తూ ఇబ్బం దులు పడుతున్నారని,ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్లే వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తే పరిస్థితి వచ్చిందని తెలిపారు.రైతు కష్టానికి విలువ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.తడిసిన,రంగు మారిన,మొలకెత్తిన ప్రతి గింజను తేమ శాతంతో సంబంధం లేకుండా



కనీస మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.తడిసిన ధాన్యం పేరుతో మిల్లర్లు,అధికారులు కలిసి క్వింటాలుకు 4 నుంచి 5 కిలోల వరకు తరుగు తీస్తూ రైతు లను దోచుకుంటున్నారని ఆరోపించారు.ఈ దోపిడీని వెంటనే అరికట్టాలని కోరారు.కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు,హమాలీలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,యుద్ధ ప్రాతిపదికన రవాణా సౌకర్యాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇప్పటికైనా మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కోరుతున్నాం. లేనిపక్షంలో రైతన్నకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

# ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**బెజ్జంకి,మే 27(ప్రజాదర్బార్):**ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఇటీవల కిరిసిన అకాల వర్షాలకు నష్టపోయిన మండలంలోని కల్లేపల్లి గ్రామానికి చెందిన పలువురి ఇళ్లను ఆయన పరిశీలించారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోని నష్టపోయిన పాఠశాలలో,అంగన్వాడీ కేంద్రంలను సరిచేసివిద్యార్థులకు సమస్యలు రాకుండా చూస్తామన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలనుఆయన పరిశీంచారు.అకాల వర్షాలకు తడిసిన వరి,మొక్కజొన్న ధాన్యం ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలుచేస్తుందన్నారు.రైతులు అధైర్య పడదన్నారు.ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ ,మార్కెట్ కమిటీ చైర్మన్



పులి కృష్ణ,వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు గూడేల్లి శ్రీకాంత్,కల్లెపల్లి సర్పంచ్ బిగుళ్ళ మోహన్,మాజీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,వడ్లూర్ సర్పంచ్ పులి రమేష్,జెల్ల ప్రభాకర్,రావుల నర్సయ్య,ర్యాకం రాజు,పులి సంతోష్,జంగిలి తిరుపతి, రొడ్డ మల్లేశం,ఎలిగె సతీష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా..**

**ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజాదర్బార్ మే 27:**జిల్లాలో జొన్నల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జొన్నల కొనుగోళ్లు, రవాణా ఏర్పాట్లపై ఆయన సంబంధిత అధికారులతో అత్యవసర గూగుల్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. జొన్నల రవాణా, గిడ్డంగుల ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు పక్కాగా పర్యవేక్షించాలని, కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ



వీడియోకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ చిత్రు, మార్క్ ఫెడ్ డిఎం మహేష్ కుమార్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, మార్కెటింగ్, రవాణా, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# త్యాగం సేవాభవానికి ప్రతిరూపం బక్రీద్ పండుగ !

**- ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**హుస్నాబాద్ మే 27 (ప్రజాదర్బార్):**ముస్లిం సోదర సోదరీమణులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పవిత్ర బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.త్యాగం, సేవాభావం, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ శాంతి, సామరస్య వాతావరణంలో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని, మైనారిటీ సోదరుల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.ఈ బక్రీద్ పర్వదినం రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నింపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

# పదోన్నతి పోలీసులకు గుర్తింపుతో పాటు విధుల పట్ల మరింత బాధ్యతను పెంచుతుంది

**- ఏఎస్సై నుండి ఎస్సైగా పదోన్నతి పొందిన శ్రీ టి. మధుసూదన్ రావుకు పదోన్నతి చిహ్నాలు అలంకరించిన జిల్లా ఎస్పీ రెట్టింపు ఉత్సాహం, నిబద్ధతతో ప్రజలకు సేవలు అందించాలి జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, IPS**



కామారెడ్డి, 27 మే, ( ప్రజాదర్బార్ ప్రతినిధి ): కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవా రం బీబీపేట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సై (ASI)గా విధులు నిర్వహిస్తూ ఎస్సై (SI)గా పదోన్నతి పొందిన శ్రీ టి. మధుసూదన్ రావు గారు జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, IPS మర్యాదపూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు నూతన ఎస్సై శ్రీ టి. మధుసూదన్ రావు గారికి శుభాకాంక్షలు తెలియ జేస్తూ, ఆయన యూనిఫాంపై పదోన్నతి చిహ్నాలు స్వయంగా అలంకరించి అభినందించారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, IPS గారు మాట్లాడుతూ, పోలీసు శాఖలో క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీతో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. పదోన్నతులు సిబ్బందిలో కొత్త ఉత్సాహాన్ని నింపడమే కాకుండా సమాజం పట్ల మరింత బాధ్యతను పెంచుతాయని పేర్కొన్నారు. పదోన్న తి అనేది కేవలం హోదా మార్పు మాత్రమే కాదు... ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందిం చే బాధ్యత కూడా. ప్రమోషన్ పొందిన సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో, జవాబుదారీతనంతో పనిచేస్తూ ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసాన్ని మరింత పెంపొందించాలి” అని ఎస్పీ గారు సూచించారు. పోలీసు శాఖ ప్రతిష్టను పెంచేలా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజల మన్ననలు పొందాలని నూతన ఎస్సైకి దిశానిర్దేశం చేశారు.

# సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



దోమకొండ మే 27 ( ప్రజా దర్బార్ ): కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామ పంచాయతీ ఆవరణలో బుధవారం సర్పంచ్ ఐరేణి నర్సయ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది రాష్ట్ర సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులతో సమా నంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెల 1వ తేదీన జీతాలను జమ చేయాలని ఉద్దేశంతో 50 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఎలక్ట్రిషన్లు వాటర్ మెన్, సపాయి సిబ్బందికి నేరుగా వారి ఖాతాలలో జీతాలను జమ చేయడం పట్ల రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూర సంతోష్, బాలరాజు, నర్సింలు, లక్ష్మి, కటిక శీను, బత్తిని సిద్ధ రాములు, మల్లేశం చంద్రయ్య గారి అనంతరెడ్డి, బాలరాజు సత్తయ్య నర్సింలు యాదగిరి జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చల్లటి మజ్జిగ పంపిణీ.



దండేపల్లి, మే 27 (ప్రజా దర్బార్) : భానుడి భగభగలకు, పెరిగిన ఉష్ణోగ్రతలకు జనం అల్లాడిపోతున్న వేళ ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో బుధవారం మండలంలోని దండేపల్లి, తాళ్ళపేట, మ్యాదరిపేట గ్రామాలలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున, గ్రామాల గుండా ప్రయాణించే వాహనదారులకు, స్థానిక ప్రజలకు, కాలినడకన వెళ్లే వారికి కాస్త ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతోనే ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**ధాన్యం అన్ లోడింగ్ ను వేగవంతం చేయాలని ఆదేశం**



నిజామాబాద్, మే 27 : ప్రజా దర్బార్ ప్రతినిధి: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని సాయి రాజలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ బాయిల్డ్ రైస్ మిల్లును కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల లోడ్ల ధాన్యం వచ్చింది, వాటిని దిగుమతి చేసుకున్నారా, ఎంత పరిమాణంలో మిల్లింగ్ జరిపారు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఎలా భద్రపరుస్తున్నారు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. మిల్లు ఆవరణలో ధాన్యం లోడ్లతో కూడిన లారీలు నిలిచి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, ఎక్కువ సంఖ్యలో హమాలీలను సమకూర్చుకుని, అన్ లోడింగ్ ను వేగవంతం చేయాలని ఆదేశించారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యాన్ని వెంటదివెంట దిగుమతి చేసుకోవాలని మిల్లు నిర్వాహకులకు సూచించారు. లేనిపక్షంలో ఆరు బయట, కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో మిల్లింగ్ చేయాలని హితవు పలికారు. ధాన్యం నిల్వలు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. అన్ లోడింగ్ లో జాప్యానికి తావులేకుండా పర్యవేక్షణ జరపాలని, రోజువారీగా తనకు నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్, ఏఎస్ఓ అరవింద్ రెడ్డి, రైస్ మిల్లుల నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

# నూతన ట్రాఫిక్ సిఐ శంకరయ్యకు ఘన సన్మానం

**- శుభాకాంక్షలు తెలిపిన టియుడబ్ల్యూజె (ఐజేయు) ప్రింట్ మీడియా షాద్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ ఫణీంద్ర**

**- టియుడబ్ల్యూజె (ఐజేయు) ప్రింట్ మీడియా షాద్ నగర్ డివిజన్ ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ నాయక్,యూనియన్ నాయకులు**



రంగారెడ్డి బ్యూరో చీఫ్ 27 మే (ప్రజాదర్బార్):- షాద్ నగర్ ట్రాఫిక్ సిఐగా శంకరయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ జర్నలిస్టులు టియుడబ్ల్యూజె (ఐజేయు) యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో కలిశారు. ఈ సందర్భంగా ప్రింట్ మీడియా అధ్యక్షుడు బూర్గుల ఫణీంద్ర సమక్షంలో జర్నలిస్టులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో పని చేసి మంచి పేరు పొందినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా తిరిగి షాద్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధుల్లో చేరడం సంతోషకరమని అన్నారు. గతంలో ఇక్కడే విధులు నిర్వహించిన అనుభవం ఉన్నందువలన ట్రాఫిక్ సమస్యను క్రమబద్ధీకరిస్తారని విశ్వసించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా షాద్ నగర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్, సంయుక్త కార్యదర్శి దర్శన్ గౌడ్, సాయి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మిక కార్పొరేషన్ చైర్మన్ కు సన్మానం




**మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ గౌడ్**

దోమకొండ మే 27 ( ప్రజా దర్బార్ ): గీత కార్మిక కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన మోతుకూ రి చంద్రశేఖర్ గౌడ్ ను టిపిసిసి కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీల సమక్షంలో బుధవా రం దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తీర్మల్ గౌడ్, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లె రమేష్ గౌడ్ లు శాలువా కప్పి ఘనంగా సన్మానించా రు. చంద్రశేఖర్ గౌడ్ కు గీత కార్మిక కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

# రైతాంగ పోరాటానికి సిద్ధం!

**సిద్ధాపూర్ డంప్ యార్డ్ ప్రతిపాదనపై మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ స్పందన**



**కొత్తూరు, మే 27 (ప్రజా దర్బార్):** పారిశ్రామికీకరణలో భాగంగా సిద్ధాపూర్ శివారులో ప్రభుత్వ భూములతో పాటు పేద రైతులకు అసైన్ చేసిన భూములను సేకరించేందుకు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. మొదట ఈ ప్రతిపాదనను నేను వ్యతిరేకించాను. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతో స్థానిక రైతులతో పాటు యువతకు ఉపాధి లభిస్తుందని అప్పటి అధికారులు వివరించడంతో అయిష్టంగానే ఒప్పుకున్నాను. రైతులు తామంతట తాముగా భూములు అప్పగిస్తేనే తీసుకోవాలని కండిషన్ పెట్టాను. తదనంతరమే భూసేకరణ చేపట్టి టీజీఐఐసీ అప్పగించాము. కాలుష్యకారక పరిశ్రమలతో ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోయారని టీజీఐఐసీకి అప్పగించిన భూముల్లో ఐటి హబ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని చెబితే నాడు ఎన్నికల సమయంలో షాద్నగర్ వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారు. అంతకుముందు ఎయిమ్స్ కళాశాల కోసం సిద్ధాపూర్ భూములను నాటి మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ టికే శ్రీదేవితో కలిసి పరిశీలించాము. ఇలా.. ఏ పని చేసినా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నాటి ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల రూపకల్పన సాగింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే సిద్ధాపూర్ భూముల్లో పరిశ్రమలు కాకుండా చెత్త డంపింగ్ యార్డ్ కు ప్రతిపాదించడం ఇక్కడి రైతులను మోసగించడం కిందికే వస్తుంది. ఉపాధి కల్పించడం చేతకాకపోతే రైతుల భూములను తిరిగి ఇవ్వండి. లేదా మరో రైతాంగ పోరాటానికి సిద్ధాపూర్ వేదిక అవుతుంది..” అని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు.

# మండల సమాఖ్యలో రూ.5.71 లక్షల బ్యాంకు లింకేజీ పంపిణీ



సదాశివనగర్, (ప్రజాదర్బార్ ప్రతినిధి): సదాశివనగర్ మండలంలో కేంద్రంలో మండల సమాఖ్య ప్రత్యేక సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ప్రభుత్వం సూచించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు . ఈ సందర్భంగా ఏ పీ ఎం ప్రసాద్ మాట్లాడుతు రూ.5 కోట్ల 71 లక్షల బ్యాంకు లింకేజీ నిధులను పంపిణీ చేశమన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల గత సీజన్ కమిషన్ చెక్కుల రూపంలో రూ.6 లక్షల 50 వేల నగదును రావడం జరిగింది అన్నారు.
ఫామ్ సబ్జెక్ట్ కార్యక్రమంలో భాగంగా రూ.5 లక్షల 60 వేల విలువైన యూనిట్లను గ్రౌండింగ్ కోసం సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు వీ ఓ వి వో ఏ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ప్రసాద్, అధ్యక్షురాలు బాలంబాయి, సీసీలు, ఎమ్మెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కాపర్తిలో ఉచిత కంటి పరీక్షలు



చిట్యాల మే 27 (ప్రజాదర్బార్):
చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో శ్రీ మాత ఐ కేర్ ఆర్టికల్స్ ఉచిత కంటి పరీక్షల కార్యక్రమాన్ని సర్పంచ్ కాటశీ వెంకటేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓర్సు సైదులు,వార్డు సభ్యులు మర్రి హరీష్ రెడ్డి తెలుసూరి నరసింహ గురు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సవాయిగూడెంలో రూ. 4 కోట్లతో సోలార్ ప్లాంట్

**- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి మే27 ( ప్రజా దర్బర్)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన మహిళా వారోత్సవాల సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామంలో రూ. 4 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్లాంట్ పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర సర్కార్ ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. వనపర్తి జిల్లాలో మొదటగా వనపర్తి మండలంలోని సవాయిగూడెం మరియు ఆత్మకూరు మండలాలకు ఈ సోలార్ ప్లాంట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందని వడ్డీ లేని రుణాలను, ఆర్టీసీ బస్సులకు ఓనర్లను, అమ్మ ఆదర్శ





పాఠశాలకు చైర్మన్గా, డీజిల్ బంకులకు ఓనర్లుగా, పాఠశాల విద్యార్థులకు బట్టలు కుట్టి వారిగా, పాఠశాలలో వంటలు చేసేవారిగా, క్యాంటీన్ నడిపేవారీగా, మహిళల పేరుపై రైసుమిల్ల ఏర్పాటు, గోదాంల నిర్మాణం, ఇలాంటి అనేక కార్యక్రమాలను చేపట్టి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రెండేళ్ల కాలంలో ఇచ్చిన హామీలే కాకుండా కొత్త హామీలను కూడా అమలు చేశామని మిగతా హామీలు కూడా వెంటనే నెరవేరుస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పదేళ్లు పాలనలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ సొంత బిడ్డను ఇంటిలో నుంచి తరిమేసే పరిస్థితి ఉందని అలాంటి వారు రాష్ట్ర లోని మహిళలు అభివృద్ధిని ఎందుకు కోరుకుంటారు అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ఎన్నో చేస్తుందని రానున్న కాలంలోనూ కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిమ్యా నాయక్, డిఆర్డిఓ ఉమాదేవి, మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, గ్రామాల సర్పంచులు మహిళా సంఘం సభ్యురాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమైంది ఇది ప్రభుత్వ చేతగానితనం,నిర్లక్ష్యమే కాక రైతులపై ఉద్దేశపూర్వకంగా సకాలంలో యూరియా ఇవ్వకుండా,కరెంట్ సరఫరాలో లోపం చేయడం కొనుగోలులో జాప్యం చేయడం వల్ల రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని ప్రభుత్వంపై భారం పడకుండా ఉంటుందని రేవంత్ కుట్ర చేస్తున్నారని నిరంజన్ రెడ్డి బుధవారం నాడు పెద్దమందడి మండల పరిధిలోని పెద్దమందడి మండల పరిధిలోని మనిగిల్లలో అల్వాల మాట్లాడుతూ నిరంజన్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం,ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీల వైఫల్యం వల్ల రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు నీటి పాలయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు కె.సి.ఆర్ వెంటనే ధాన్యం కొనుగోలు చేసి వారంలోపల రైతుల ఖాతాలో డబ్బులు వేశారని అన్నారు. నేడు రేవంత్ రెడ్డి పాలనలో రైతులు ధాన్యాన్ని అమ్మడానికి నెలలుగా వేచి చూడాల్సివస్తుందని దుయ్యబట్టారు. రైతులతో వారు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తొందరగా ధాన్యం పంపే ఏర్పాట్లు చేస్తా నని తెలిపారు. నిరంజన్ రెడ్డి వెంట జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,రైతు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి,రఘుపతి రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,వేణు యాదవ్,కుమార్ యాదవ్ మాజీ ప్రజాప్రతినిధులు, లక్ష్మి కాంత్ రెడ్డి, మాలపల్లె వెంకట్ రెడ్డి,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు అల్పాహారం అందించిన వ్యాపారవేత్త




పెంచికల్ పేట్, మే 27,ప్రజాదర్బార్ : పెంచికల్‌పేట్ మండలంలోని అగర్‌గూడ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు పని నిమిత్తం ప్రతిరోజూ సుమారు మూడు కిలోమీటర్ల దూరం వెళ్లి పనులు నిర్వహిస్తున్నారు. కూలీలు తీవ్ర ఎండలో శ్రమిస్తూ ఆకలితో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన వ్యాపారవేత్త ఆడేటి కార్తీక్ మానవత్వంతో స్పందించి వారికి అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు ఆడేటి కార్తీక్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు కూడా ఆయన సేవా భావాన్ని అభినందించారు.

# మహిళా సంఘాలకు అండగా గ్రామైక్య సంఘ భవనం

### –పట్నాపూర్లో రూ.10 లక్షలతో నూతన భవన నిర్మాణానికి భూమిపూజ



జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్ మే 27: మండలంలోని పట్నాపూర్ గ్రామపంచాయతిలో మహిళా సంఘాల సమావేశాలు,శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామైక్య సంఘ (వివో) భవనానికి సర్పంచ్ కందారే లక్ష్మీ బాలాజీ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామైక్య సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, మహిళల ఆర్థికాభివృద్ధికి ఈ భవనం ఉపయోగపడేలా నిర్మాణ పనులు చేపట్టాలని తెలిపారు. భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మగాడే జ్ఞానేశ్వర్, ససాని గోపాల్,హనుమంత్ పటేల్,హనుమతి,ఐకెపి సిసి రాథోడ్ శ్రీనివాస్,ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తడిసిన మొక్కజొన్నను వెంటనే కొనుగోలు చేయాలి

### -- టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాయ గౌడ్



సదాశివనగర్ మే 27 (ప్రజాదర్బార్ ప్రతినిధి): సదాశివనగర్ మండలంలోని అకాల వర్షాలతో మొక్కజొన్న పంట తడిసి రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాయ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో లోని అకాల వర్షం తో తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .ప్రభుత్వ నిర్లక్ష్యం, కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జరిగిన జాప్యం కారణంగా అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రతి కొనుగోలు కేంద్రంలో వరి, మొక్కజొన్న తూకం వేసిన రెండు నుంచి మూడు వేల బస్తాలు నిల్వ ఉన్నాయని తెలిపారు. కళ్లముందే ఆరుగాలం కష్టం నీటిపాలవుతుండటంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారని పేర్కొన్నారు. తేమ శాతం నిబంధనలు లేకుండా తడిసిన ప్రతి గింజను మద్దతు ధరకు ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి రాస్తారోకో, జాతీయ రహదారి ముట్టడి చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, జంగం గారి సాయిలు, రైతులు ఎర్రవటి గంగారెడ్డి, కాటిపల్లి చిన్న దత్తారెడ్డి, కాటిపల్లి బాలారెడ్డి, ముసుకు సంతోష్ రెడ్డి, కే సంతోష్ రెడ్డి, కుంట అంజలి రెడ్డి, నర్సారెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ సుజాత బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పద్మాజీవాడి సొసైటీ ఎదుట రైతుల ఆందోళన




సదాశివనగర్, మే 27 (ప్రజాదర్బర్ ప్రతినిధి): పద్మజీవాడి సొసైటీ పరిధిలో ధాన్యం కొనుగోలు ఆలస్యమవడంతో అకాల వర్షానికి ధాన్యం తడిసిపోయి రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సొసైటీ ఎదుట రైతులు నిరసన చేపట్టి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు జాప్యం కారణంగానే నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ పడిగేల రాజేశ్వరరావు సొసైటీ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఆయన సిబ్బందితో మాట్లాడి వెంటనే ధాన్యం తరలింపునకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన రవాణా సౌకర్యం తక్షణమే కల్పించాలని అధికారులను కోరారు.
వర్షాలు మరింత కురిసే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకుని రైతుల నష్టాన్ని నివారించాలని ఆయన సూచించారు. రైతులకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సంబంధిత అధికారులు త్వరగా స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేద్దాం

### -ప్రజలు భారీగా తరలిరావాలని జైనూర్ మార్కెట్ కమిటి చైర్మన్ పిలుపు





జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, మే 27: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" ముగింపు కార్యక్రమంలో భాగంగా జూన్ 1న కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ రావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, చేయూత పథకం కింద అర్హులైన కొత్త పింఛన్ల ఆమోద ప్రక్రియకు ఈ సభ నుంచే శ్రీకారం చుట్టనున్నారని తెలిపారు. అలాగే ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు నిర్మాణంపై కూడా సిఎం కీలక ప్రకటన చేసే అవకాశముందని చెప్పారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి కలలుగన్న ఈ ప్రాజెక్టును పూర్తి చేసి బీడు భూములను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు.జిల్లా నలుమూలల నుంచి ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులు, యువత పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ ముఖీద్, మాజీ వైస్ ఎంపిపిలు షేక్ రషీద్,ఆత్రం ప్రకాష్,సర్పంచులు మడవి మనోహర్,తొడసం రాజేందర్,ఆత్రం మీరా బాయి,జాలీంశా,మెస్రం స్పందన భూపతి,మార్కెట్ కమిటి సభ్యుడు లింగు, మాజీ కోఆప్షన్ సభ్యుడు అఫ్రోజ్,కాంగ్రెస్ నాయకులు ఆత్రం శంకర్, మెస్రం అంబాజీ రావు,పెందుర్ ప్రకాష్,కనక గంగారాం, అజ్జులాల, హైమద్,షేక్ రహీం,హైదర్, షేక్ అబ్బు,సేద్మకి నాగోరావు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సింగరేణి లో ఉచిత వైద్యం కల్పించాలి

నస్పూర్, మే 27 (ప్రజాదర్బార్) : సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ యూనియన్ కొత్త కాపు లక్ష్మారెడ్డి సీఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యులు, పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం. రమాకాంత్, అడ్వైజర్ పులి రాజి రెడ్డి సంయుక్తంగా సింగరేణి భవన్లో సింగరేణి డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు తో 27, మే 2026 న సమావేశం జరిగినది. ఈ సమావేశంలో సింగరేణి పెన్షనర్స్ విషయాలపై సుదీర్ఘంగా చర్చల అనంతరం పెన్షనర్స్ సమస్యలను సానుకూలంగా స్పందిస్తూ పరిష్కరించుటకు పా గౌతమ్ పొట్రు అంగీకరించినట్లు వారు తెలిపారు. సిపిఆర్ఎంఎస్ కార్డు లేని రిటైర్డ్ కార్మికులకు సింగరేణి లో ఉచితంగా వైద్యం చేయుటకు సానుకూలంగా స్పందించారు. సింగరేణి హాస్పిటల్స్ లో పెన్షనర్స్ కు సపరేటు వ్యవస్థ ఏర్పాటుకు అంగీకరించినట్లు, ప్రతి మూడు నెలలకు ఒకసారి మందులు ఇవ్వాలని 45 రోజులలో మెడికల్ బిల్స్ రియంబర్స్ మెంటు చేయాలని పెన్షనర్స్ ఉన్న చోటుకు సమీపంలో ఉన్న మందుల షాపులలో మందులు ఇవ్వాలని ప్రతి సంవత్సరం 25000 ప్రతి సభ్యునికి వైద్య ఖర్చులు ఇవ్వాలని సిపిఆర్ఎంఎస్ లిమిట్ ఎనిమిది లక్షలకు నుండి 15 లక్షలకు పెంచాలని వైద్యం చేసిన ప్రతిసారి ఎస్ఎంఎస్ పంపించాలని తదితర సమస్యలపై చర్చించడం జరిగినదని. సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు హామీ ఇవ్వడం జరిగినదని వారు తెలిపారు.



# అకాల వర్షాలతో రైతులకు నష్టం కలగకుండా ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలి

### – కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



సదాశివనగర్, మే 27 (ప్రజాదర్బార్ ప్రతినిధి): కామారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న వరి కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. బుధవారం సదాశివనగర్ మండలంలోని అడ్లూరి ఎల్లారెడ్డి వరి కొనుగోలు కేంద్రం, శ్రీ మన్నారాయణ రైస్ మిల్‌లను ఆయన తనిఖీ చేశారు. అకాల వర్షాల కారణంగా రైతుల ధాన్యం నష్టం చెందకుండా వెంటనే మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
కొనుగోలు కేంద్రాల వద్ద నీరు నిల్వ కాకుండా కాలువలు ఏర్పాటు చేయాలని, ధాన్యం కుప్పలను టార్పాలిన్‌లతో పూర్తిగా కప్పి భద్రపరచాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో సుమారు 1,100 మెట్రిక్ టన్నుల వరి పంట అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 3,78,000 మెట్రిక్ టన్నుల వరి సేకరణ పూర్తయిందని, ప్రస్తుతం 1,064 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు, డీఎం శ్రీకాంత్, తహశీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ కేసును ఛేదించిన పట్టణ పోలీస్‌లు.

### – ఇద్దరిని అరెస్ట్ చేసి,దొంగిలించిన సొమ్ము స్వాధీనపర్చుకున్న పోలీస్ లు.
### – జల్సాలకు అలవాటుపడి, ఎలాగైనా డబ్బు సంపాదించాలనే క్రూరమైన ఉద్దేశంతోనే దొంగతనాలు.
### – మందమర్రి సీఐ పర్శ రమేష్.




రామకృష్ణాపూర్, మే 27 (ప్రజాదర్బార్): రామగుండం పోలీస్ కమిషనరేట్ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ శ్రీనివాస నగర్ లో నివాసముండే నల్లాల రాయమల్లక్క అను మహిళా మంగళవారం మధ్యానం తన ఇంట్లో నిద్రిస్తుండగా తన మెడలోనుండి పుస్తేలత్రాడును గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు లాకెళ్ళారని స్తానిక పోలీస్ స్టేషన్ యందు పిర్యాదు. ఈ విషయం పై బుదవారం స్తానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయ మిత్రుల సమావేశంలో మందమర్రి సీఐ పర్శ రమేష్ తెలిపిన వివరాల ప్రకారంగా డీసీపీ ఎగ్గడి భాస్కర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ లు రెండు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలిస్తుండగా పోలీస్ లకున్న సమాచారం మేరకు బుదవారం ఉదయం స్తానిక సింగరేణి ఏరియా ఆసుపత్రి వద్ద పట్టణ ఎస్సై జాడి శ్రీధర్ తోపాటు, పోలీస్ లు తనికిలు నిర్వహించగా ఆసుపత్రి ఆటో స్టాండ్ వద్ద అనుమాన స్పదంగా కనిపించిన ఇద్దరిని పట్టుకొని సోదాలు నిర్వహించగా వారి వద్దనుండి బంగారు పుస్తేలత్రాడు దొరికిందనీ తెలిపారు. వారిని విచారించగా ఇద్దరు గజ్జి శ్యాం ,గజ్జి రమ అలియాస్ ఐలక్క ఇదే కాలానికి చెందిన నల్లాల రాయమల్లక్క వద్ద దొంగిలించిన సొమ్ము ను మంచిర్యాలలో అమ్మడానికి వెళ్తున్నట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. పోలీస్ లు వారిని అదుపులోకి తీసుకుని, దొంగిలించిన బంగారు పుస్తేలత్రాడును స్వాధీన పరచుకోవడం జరిగిందని,వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చడం జరుగుతుందని ఆయన తెలిపారు.జల్సాలకు అలవాటుపడి ఆర్థిక ఇబ్బందుల్లో ఎలాగైనా డబ్బు సంపాదించాలనే క్రూరమైన ఉద్దేశంతోనే దొంగతనాలకు పాల్పడ్డారని, ఒకే కాలనిలో ఉండి పట్టపగలే ఇంతటి దారుణ ఘటనకు పాల్పడ్డ వీరు ఎంతటి క్రూరత్వానికైన తెగిస్తారని,ఇలాంటి వారిపట్ల సమాజం కూడా ఎప్పటి కప్పుడు గమనిస్తూ,జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ లు రెండు బృందాలుగా ఏర్పడి అనతి కాలంలోనే కేసును ఛేదించిన పట్టణ ఎస్సై జాడి శ్రీధర్ తోపాటు, ఆయన సిబ్బందికి సిఐ రివార్డ్ తోపాటు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు.

# కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి,27 మే, ( ప్రజాదర్బార్ ప్రతినిధి ): కామారెడ్డి జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించా రు.బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి సంబంధిత అధికారుల తో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించేందుకు ట్రాన్స్పోర్ట్ ద్వారా వెహికల్స్ సంఖ్యను పెంచాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు మరియు జొన్న కొనుగోళ్ల కోసం అవసరమైన వెహికల్స్‌ను సిద్ధంగా ఉంచాలని తెలిపారు.ఇంకా జొన్న కొనుగోలు ప్రక్రియ పూర్తి కాని కేంద్రాలలో వెంటనే ప్రక్రియ పూర్తి చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగో లు కేంద్రాల్లో పెండింగ్‌లో ఉన్న టాబ్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.సీఎంఆ ర్ కొరకు ఏర్పాటు చేసిన వాహనాలను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పంపించి ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అలరించిన కుస్తీ పోటీలు



నిజాంసాగర్ (జుక్కల్) మే 27, ప్రజాదర్బార్: నిజాంసాగర్ మండలం చిన్న ఆరేపల్లి గ్రామంలో నల్ల పోచమ్మ, ముత్యాల పోచమ్మ జాతర ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం కుస్తీ పోటీలు అలరించాయి. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నామని గ్రామ కమిటీ అధ్యక్షులు వసంతరావు పటేల్ తెలిపారు.ఈ సందర్భంగా కుస్తీ పోటీలు రసవత్తరంగా జరిగాయి. కుస్తీ పోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతోపాటు బంధువులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.కుస్తీ పోటీలను మహిళలు, ప్రజలు ఆసక్తిగా చూశారు.చివరి కుస్తీ పట్టేందుకు మల్లయోధులు పోటా పోటీ పడ్డారు. కుస్తీ పోటీలో గెలుపొందిన మల్లయోధులకు గ్రామ సర్పంచ్ నందాస మోహన్, గ్రామ కమిటీ అధ్యక్షులు వసంతరావు పటేల్ నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలని వీవోఏల నిరసన

పెంచికల్ పేట్, మే 27,ప్రజాదర్బార్ : పెంచికల్‌పేట్ మండలంలోని స్వర్ణజ్యోతి మండల సమైక్య ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న గ్రామ సంఘాల వీవోఏలు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.
వీవోఏల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు గత ఎనిమిది రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మండల సమైక్య కార్యాలయం ఎదుట ప్లకార్డులు పట్టుకుని తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు.ఉ ద్యోగ భద్రతతో పాటు తగిన వేతనాలు, సేవా పరిరక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని వీవోఏలు విజ్ఞప్తి చేశారు.



# ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమైంది.

**– మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



వనపర్తి జిల్లా ప్రతినిధి మే27 ( ప్రజా దర్బర్) ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమైంది ఇది ప్రభుత్వ చేతగానితనం,నిర్లక్ష్యమే కాక రైతులపై ఉద్దేశపూర్వకంగా సకాలంలో యూరియా ఇవ్వకుండా,కరెంట్ సరఫరాలో లోపం చేయడం కొనుగోలులో జాప్యం చేయడం వల్ల రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని ప్రభుత్వంపై భారం పడకుండా ఉంటుందని రేవంత్ కుట్ర చేస్తున్నారని నిరంజన్ రెడ్డి బుధవారం నాడు పెద్దమందడి మండల పరిధిలోని పెద్దమందడి మండల పరిధిలోని మనిగిల్లలో అల్వాల మాట్లాడుతూ

నిరంజన్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం,ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీల వైఫల్యం వల్ల రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు నీటి పాలయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు కె.సి.ఆర్ వెంటనే ధాన్యం కొనుగోలు చేసి వారంలోపల రైతుల ఖాతాలో డబ్బులు వేశారని అన్నారు. నేడు రేవంత్ రెడ్డి పాలనలో రైతులు ధాన్యాన్ని అమ్మడానికి నెలలుగా వేచి చూడాల్సివస్తుందని దుయ్యబట్టారు. రైతులతో వారు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తొందరగా ధాన్యం పంపే ఏర్పాట్లు చేస్తా నని తెలిపారు. నిరంజన్ రెడ్డి వెంట జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,రైతు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి,రఘుపతి రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,వేణు యాదవ్,కుమార్ యాదవ్ మాజీ ప్రజాప్రతినిధులు, లక్ష్మి కాంత్ రెడ్డి, మాలపల్లె వెంకట్ రెడ్డి,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పొగాకు వినియోగంపై అవగాహన కార్యక్రమం

జన్నారం, మే 27 (ప్రజాదర్బార్) : ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31ను పురస్కరించుకొని తపలాపూర్ గ్రామంలో పొగాకు వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పొగాకు ఉత్పత్తులు అయిన గుట్కా, సిగరెట్, ఖైనీ, బీడీ తదితరాలను ఏ రూపంలో వినియోగించినా నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, టిబి వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలకు వివరించారు. అనంతరం పొగాకు ఉత్పత్తులను దూరంగా ఉండాలని గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జంగమ్మ, హెల్త్ అసిస్టెంట్ కమలాకర్, మాధవి, గ్రామ సర్పంచ్ కవిత రాజన్న, ఉప సర్పంచ్ మామిడి రాజన్న, కార్యదర్శి రమేష్, ఆశా కార్యకర్తలు లలిత, విజయతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సుల్తాన్ నగర్ లో ఘనంగా బారేడు

## పోచమ్మ జాతర ఉత్సవాలు

నిజాంసాగర్ (జుక్కల్) మే 27, ప్రజాదర్బార్: నిజాంసాగర్ మండలం సుల్తా న్ నగర్ గ్రామంలో బుధవారం బారేడు పోచమ్మ జాతర ఉత్సవాలను పురస్కరించుకొని కుస్తీ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు కుస్తీ పోటీలు ప్రశాంతంగా జరిగాయి. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలతో పాటు పిట్లం, బిచ్కుంద,మద్నూర్,జుక్కల్, నారాయణఖేడ్ తదితర ప్రాంతాలకు చెందిన మల్లయోధులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

కుస్తీ పోటీలలో గెలుపొందిన మల్లయోధులకు గ్రామ సర్పంచ్ వడ్ల బ్రహ్మం, గ్రామ పెద్దలు చేతుల మీదుగా నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వైపాల్ రెడ్డి, కుర్మా



సాయిలు,హుసేని, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



జన్నారం, మే 27 (ప్రజాదర్బార్): అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోవడంతో ఆందోళనలో ఉన్న రైతులకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భరోసా ఇచ్చారు. తడిసిన ప్రతి ధాన్యపు గింజను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు .

మంగళవారం సాయంత్రం మండలంలో భారీ ఈదురుగాలులు, ఉరుములతో కూడిన వర్షం కురవడంతో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉంచిన వడ్లు తడిసిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న ఆయన, వెంటనే మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో ఫోన్‌లో మాట్లాడి తడిసిన ధాన్యాన్ని కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు.

అనంతరం వర్షాలకు దెబ్బతిన్న ఎస్.కె. ఫంక్షన్ హాల్‌ను పరిశీలించి యజమాని ఎస్కే బాషారత్‌ను పరామర్శించారు. తర్వాత మండల స్థాయి అధికారులతో సమావేశమై వర్షాల ప్రభావం, రైతుల పరిస్థితిపై సమీక్షించారు . రైతులు ధైర్యంగా ఉండాలని, వారి కష్టానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. రైతు పండించిన ప్రతి గింజకు విలువ వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బక్కయ్య, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, సెర్ప్ ఏపీఓ లలిత కుమారి, ఇన్‌చార్జి మండల వ్యవసాయ శాఖాధికారి అంజిత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ ఫసిహుల్ల, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందు నాయక్, మాణిక్యం, రాజేష్, మోహన్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో మృతి చెందిన ఇద్దరు

# ఆదివాసీ కుటుంబాలను ఆదుకోవాలి

**తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్**

పెంచికల్ పేట్,మే 27,ప్రజాదర్బార్ : పెంచికల్పేట్ మండలంలోని కమ్మర్గాం గ్రామపంచాయతీ పరిధిలో మూడు రోజుల వ్యవధిలో ఇద్దరు ఆదివాసీలు వడదెబ్బకు మృతి చెందడం విషాదకరమని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ పేర్కొన్నారు. గుండెపల్లి గ్రామానికి చెందిన తలండి నారాయణ తునికాకు కూలీగా పని చేస్తూ వడదెబ్బకు గురై మంగళవారం మృతి చెందగా, అదే గ్రామపంచాయతీ పరిధిలోని నందిగాం గ్రామానికి చెందిన తలండి చంద్రయ్య ఆదివారం వడదెబ్బతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనల నేపథ్యంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు బుధవారం గుండెపల్లిలో తలండి నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నారాయణ కుమారుడు శ్రీనివాస్, కుమార్తె చిట్టి మాట్లాడుతూ, తమ తండ్రి శుక్రవారం, శనివారం తునికాకు సేకరణ పనులకు వెళ్లి తీవ్ర ఎండలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. సోమవారం ఆరోగ్యం మరింత క్షీణించడంతో మంగళవారం ఉదయం 108 అంబులెన్స్‌లో బెజ్జూర్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఉదయం 11 గంటల ప్రాంతంలో మృతి చెందినట్లు వివరించారు. ఈ సందర్భంగా కోట శ్రీనివాస్ మాట్లాడుతూ, మండలంలో వరుసగా ఇద్దరు ఆదివాసీలు వడదెబ్బతో మృతి చెందడం బాధాకరమన్నారు. తలండి నారాయణ తునికాకు కూలీ కావడంతో తునికాకు సేకరణ విధానాల ప్రకారం అతని కుటుంబానికి రావలసిన నష్టపరిహారాన్ని సంబంధిత కాంట్రాక్టర్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కుటుంబాన్ని పరామర్శించకపోవడం బాధాకరమని, అధికారులు వెంటనే స్పందించి రెండు కుటుంబాలను కలిసి వివరాలు సేకరించి న్యాయం చేయాలని కోరారు. అలాగే బెజ్జూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నారాయణ మృతి చెందినప్పటికీ ఆసుపత్రి సిబ్బంది మరణ ధ్రువీకరణ పత్రం ఇవ్వకపో వడం నిర్లక్ష్యానికి





నిదర్శనమని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తలండి చంద్రయ్య, తలండి నారాయణ కుటుంబాలకు చట్టప్రకారం సహాయం అందించడంతో పాటు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషి యా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్మర్గాం మాజీ సర్పంచ్ మడప శ్రీనివాస్, సులుగుపల్లి సర్పంచ్ సోయం చిన్నయ్య, ఉపసర్పంచ్ కుడిమేత తిరుపతి, మొర్లిగూడ సర్పంచ్ పోర్తేటి వెంకటేష్, టీఏజీఎస్ మండల అధ్యక్షుడు మడే మల్లేష్, ఎలుముల వెంకన్న, సిడాం శంకర్, పెంధం ఆనంద్‌కుమార్, తోడసం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ

## అధ్యక్షుడి గా కొమ్ము.వెంకట్ స్వామి

వనపర్తి మే27 ( ప్రజా దర్బర్)పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా కొమ్ము.వెంకటస్వామి నియామకమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధికారిక నియామక పత్రము అందజేశారు.

ఈ సందర్భంగా కొమ్ము.వెంకటస్వామి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మండల అధ్యక్షుడి కీలకపాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పెద్దమందడి మండల అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు అప్పగించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వనపర్తి ఎమ్మెల్యే తూడి.మేఘ రెడ్డి,వనపర్తి డిసిసి అధ్యక్షులు కొత్తకాపూ.శివసేన రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. అందర్నీ సమన్వయం చేసుకుంటూ పెద్దమందడి మండలంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. మండల నూతన అధ్యక్షుడు కొమ్ము.వెంకటస్వామి నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఆదివాసి సంస్కృతికి ప్రతీకగా మొహుతుర్ విత్తనాల పండుగ

జైనూర్,ప్రజా దర్బార్ న్యూస్, మే 27: జైనూర్ మండలంలోని కాశి పటేల్ గూడ గ్రామంలో ఆదివాసి సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే "విజంగ్ మొహుతుర్" విత్తనాల పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ప్రకృతితో మమేకమైన ఆదివాసి జీవన విధానాన్ని ప్రతిబింబించేఈ పండుగ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావర ణాన్ని నెలకొల్పింది. గ్రామానికి చెందిన కొడప శ్రీకాంత్ పటేల్ కుటుంబ సభ్యులతో కలిసి తమ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి విత్తనాలకు సంప్రదా యబద్ధంగా ప్రత్యేక పూజలు చేశారు. ప్రకృతి దేవతలను ప్రార్థిస్తూ,ఈ ఏడాది పంటలు సమృద్ధిగా పండాలని,రైతుల ఇళ్లు ఆనందాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఆదివాసి జీవన విధానంలో వ్యవసాయం కేవలం ఉపాధి మాత్రమే కాకుండా సంస్కృతి, విశ్వాసాలతో ముడిపడి ఉందన్నారు. "మొహుతుర్" విత్తనాల పండుగ రైతుల్లో కొత్త ఆశలను నింపుతూ, ప్రకృతిపట్ల కృతజ్ఞత భావాన్ని చాటి చెప్పే ఆచారంగా తరతరాలుగా కొనసాగుతోందని పేర్కొన్నారు. సాంప్రదాయ దుస్తులు,పూజా కార్యక్రమాలు,గ్రామస్తుల ఉత్సాహభరిత పాల్గొనికతో పండుగ సందడిగా సాగింది. చిన్నా పెద్దా తేడా లేకుండా గ్రామస్థులంతా కలిసి పాల్గొని ఆదివాసి సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించారు.




# వృథాలోంచి వెలుగులు.. పంచాయతీ నిధుల

## పొదుపులో ఎల్కపల్లి సర్పంచ్ ఆదర్శం

**– నాణ్యత లేని కొనుగోలు కుప్పలుగా పాడైపోయిన బల్బులు....**

**– లక్షల్లో గ్రామపంచాయతీ నిధులు వృథా...**



పెంచికల్ పేట్, మే 27,ప్రజాదర్బార్ : ప్రభుత్వ నిధుల కొరత మధ్య కూడా వినూత్న ఆలోచనతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తూ ఎల్కపల్లి గ్రామ సర్పంచ్ భక్తు రామ్ చందర్ ఆదర్శంగా నిలుస్తున్నారు. పంచాయతీ భవనంలో తుప్పుపట్టి, పాడైపోయి మూలనపడ్డ వీధి దీపాలను తక్కువ ఖర్చుతో మరమ్మతులు చేయించి మళ్లీ వినియోగంలోకి తీసుకొచ్చి గ్రామంలో వెలుగులు నింపుతున్నారు. గతంలో సర్పంచ్ ఎన్నికలకు ముందు ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీల్లో భారీ స్థాయిలో నిధుల వ్యయం జరిగినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అప్పట్లో ఒక్కో వీధి దీపం కోసం రూ.1,000 నుంచి రూ.1,200 వరకు ఖర్చు చూపించినప్పటికీ, నాణ్యతలేని బల్బులు కొద్ది రోజులకే పనికిరాకుండా పోయాయని పేర్కొంటున్నారు. దీంతో ఆ బల్బులు పంచాయతీ కార్యాలయంలో కుప్పలుగా పేరుకుపోయాయి. ప్రస్తుతం నిధుల కొరత ఉన్న నేపథ్యంలో కొత్త బల్బులు కొనుగోలు చేయకుండా, ఇప్పటికే ఉన్న పాత బల్బులను పరిశీలించిన సర్పంచ్ భక్తు రామ్ చందర్ వాటిని తక్కువ ఖర్చుతో



మరమ్మతులు చేయించారు. రిపేర్ చేసిన బల్బులు మళ్లీ సక్రమంగా వెలుగులు ఇస్తుండటంతో వాటినే గ్రామంలోని వీధి దీపాలుగా అమర్చుతున్నారు. ఈ చర్య వల్ల పంచాయతీకి వేల రూపాయల ఖర్చు ఆదా అయినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. నిధులు లేవని చేతులు ముడుచుకోకుండా, పాత వనరులను పునర్వినియోగంలోకి తీసుకురావడం ద్వారా గ్రామాభివృద్ధికి కొత్త దారిని చూపించిన సర్పంచ్‌ను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ప్రతి పంచాయతీలో ఇలాంటి ప్రజాహిత దృక్పథం కలిగిన ప్రజాప్రతినిధులు అవసరమని వారు అభిప్రాయపడుతున్నారు. సర్పంచ్ భక్తు రామ్ చందర్ మాట్లాడుతూ, "ప్రజలు కష్టపడి చెల్లించిన పన్నుల రూపంలో వచ్చిన ప్రతి రూపాయి విలువైనది. అవసరం లేని ఖర్చులు చేయకుండా, అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నాం" అని తెలిపారు.

# అకాల వర్షాలతో రైతులకు నష్టం కలగకుండా

## వేగంగా ధాన్యం మిల్లులకు తరలించాలి

**– జిల్లా కలెక్టర్.ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి మే 27 ( ప్రజా దర్బార్ జిల్లా ప్రతినిధి ): జిల్లాలో కొనసాగుతున్న వరి కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. కామారెడ్డి మండలం లోని ఉగ్రవాయి గ్రామంలో ఉన్న గురు రాఘవేంద్ర రైస్ మిల్‌ను తనిఖీ చేసి, ధాన్యం నిల్వలు, రవాణా , మిల్లింగ్ ప్రక్రియపై అధికారులతో సమీక్ష చేసి ప్రతి రోజు కనీసం 15 లారీల దాన్యం దించుకోవాలి అని మిల్లర్ లను ఆదేశించారు. అనంతరం శాబ్దిపూర్ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శిం చి రైతులతో మాట్లాడారు. సదాశివనగర్ మండలంలోని అడ్లూరి ఎల్లారెడ్డి వరి కొనుగోలు కేంద్రం, శ్రీ మన్నారాయణ రైస్ మిల్‌లను పరిశీలించారు. అకాల వర్షాల కారణంగా జిల్లాలో సుమారు 1,100 మెట్రిక్ టన్నుల వరి పంట దెబ్బతిన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 3,78,000 మెట్రిక్ టన్నుల వరి సేకరణ పూర్తయినట్లు తెలిపారు. ఇందులో ప్రస్తుతం 1,064 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలో ఉన్నట్లు పేర్కొన్నారు. వర్షాల వల్ల. ధాన్యం తడవకుండా వెంటనే మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద నీరు నిల్వ ఉండకుండా కంధకం కాలువలు ఏర్పాటు చేయాలని, ధాన్యం కుప్పలను టార్పాలిన్ లతో క్రింది నుండి పైకి, పైనుండి క్రిందకు కప్పి ఉంచాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్ , సివిల్ సప్లయ్ అధికారి వెంకటేశ్వర్లు, డిఎం శ్రీకాంత్, తహశీల్దార్లు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39
Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com